
ప్రజాశక్తి
కడప
బుధవారం
జనవరి- 3
2018
పేజీలు : 12



జిఎన్ఎస్ఎస్ ఫేజ్-2కు పాతరే!





1, 2 4, 5, 6, 7 ప్యాకేజీలకు గ్రహణం

గండికోట నిర్వాసితులకు పరిహారమెప్పుడో?

సర్వరాయసాగర్, వామికొండ, పిబిసికి సప్లయ్ ఛానల్లేవీ

నేడు జిల్లాకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాక

ప్రభుత్వం జిఎన్ఎస్ఎస్ ఫేజ్-2 పనులకు పాతరేసింది. టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులు పాత ధరలతో సాధ్యం కాదనడంతో1, 2, 4, 5, 6, 7 ప్యాకేజీలను రద్దు చేసింది. జిల్లాలోని సర్వరాయసాగర్, వామికొండ, సిబిఆర్, పిబిసి, మైలవరం, వెలిగల్లు, ఝరికోన, అన్నమయ్య ప్రాజెక్టుల సప్లయ్ ఛానళ్ల పురోగతి ప్రశ్నార్థకంగా మారింది. ఫలితంగా లక్షలాది ఎకరాలకు సాగునీరందని దుస్థితి దాపురించింది. ఇదేతరహాలో గండికోట, సోలార్ నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల్లో మీనమేషాలు లెక్కిస్తోంది. ముఖ్యమంత్రి హామీల్లో భాగమైన గండికోట రిజర్వాయర్‌లో నీటినిల్వ, ఐటీ కారిడార్, అపెరల్ పార్క్, ఉద్యానవన యూనివర్శిటీ, హజ్‌హౌస్, ఉక్కు పరిశ్రమ వంటి హామీలన్నీ నిలదీసి ప్రశ్నిస్తున్నాయి. బుధవారం పార్నపల్లి డెలివరీ సిస్టెర్న్ పాయింట్ ఆవిష్కరణ, పులివెందుల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరవుతున్నారు.

4లో

నిరసనల వెల్లువ



వేంపల్లిలో.. బైఠాయించిన గ్రామస్తులతో చర్చిస్తున్న ఎంపిడిఒ

6లో

పలు చోట్ల నిలదీతలు, ధర్నాలు

వేంపల్లెలో రోడ్డుపై రైతుల బైటాయింపు

సమస్యలపై మహిళలు ఆందోళన

ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమం మంగళవారం జిల్లాలో అధికారులు అట్టహాసంగా ప్రారంభించారు. పలువురు స్థానికుల నుంచి నిరసనలు వెల్లువెత్తాయి. పలుచోట్ల ధర్నాలు, అడ్డగింతలు అధికారులకు ఎదురయ్యాయి.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : 'మేడా'


గుండెపోటుతో బస్సులో మృతి చెందిన నాగయ్య

గుండెపోటుతో చేనేత కార్మికుడు మృతి

ప్రజాశక్తి - రాజంపేట

పుల్లంపేట గ్రామానికి చెందిన నూకల నాగయ్య (70) అనే చేనేత కార్మికుడు మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆర్‌టిసి బస్సు (పెద్ద ఓరంపాడు)లో మృతి చెందాడు. ఈ సంఘటనపై రాజంపేట రూరల్ ఎస్ఐ మహేష్ నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డివిజన్ పరిధిలోని పుల్లంపేట గ్రామంలో చేనేత చీరల నెత్తిమూట వ్యాపారంతో జీవనం సాగిస్తున్న నాగయ్య గత కొన్ని సంవత్సరాలుగా రాయచోటి ప్రాంతాలలో చీరలు వ్యాపారంతో జీవనం సాగించేవాడు. నూతన సంవత్సర వేడుకలు పూర్తిచేసుకొని తెల్లవారి 5 గంటలకు పుల్లంపేట నుండి పెద్దఓరంపాడు బస్సులో రాజంపేటకు బయలుదేరారుడు. వెంకటరాజంపేటకు బస్సు చేరుకొనే సమయానికి ఒక్కసారిగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే బస్సులో కుప్పకూలిపోయాడు. ఈ విషయాన్ని గ్రహించిన కండెక్టర్, డ్రైవర్‌లు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అప్పటికే నాగయ్య మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. నాగయ్య భార్యకు, బంధువులకు ఈవార్త తెలియగానే ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయారు. నాగయ్యకు పిల్లలు లేకపోవడం గమనార్హం. నాగయ్య చేనేత కార్మికుడిగా ఇంతకాలం చీరలు అమ్ముకొంటూ జీవనం సాగిస్తున్నాడు. ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు అరికట్టొచ్చు

ప్రజాశక్తి - రాజంపేట

వాహనదారులు రోడ్డు నియమనిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవని ఎంవిఐ రాజాబాబు అన్నారు. మంగళవారం ఎంవిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కంటే నేడు రోడ్డు ప్రమాదాలు ఘణనీయంగా తగ్గుముఖం పట్టాయన్నారు. ముఖ్యంగా కళాశాలలు, పాఠశాలలు, ఆటో, ఆర్‌టిసి డ్రైవర్లకు రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన కల్పించడం వల్ల చాలా మంది నేడు నిబంధనలు పాటిస్తున్నారన్నారు. ముఖ్యంగా హెల్మెట్‌ల వాడకం పెరిగిందన్నారు. అటు పోలీసులు, ఇటు తమ శాఖ సంయుక్తంగా వాహనాల తనిఖీలు చేపట్టడం వల్ల ప్రమాదాలు తగ్గాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలుసుకొన్న చాలా మంది నేడు మద్యం సేవించి వాహనాలు నడపడం తక్కువగా ఉన్నాయన్నారు. గత సంవత్సరం డిసెంబరు 31న వాహన ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారని, ఈ సంవత్సరం డిఎస్‌పి లక్ష్మీనారాయణ, సిఐలు, పోలీసు సిబ్బంది ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేయడంతో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారు కానరాలేదన్నారు.

10న ఆలయ భూములకు టెండర్లు

ప్రజాశక్తి ఒంటిమిట్ట

శ్రీకోదండరామస్వామివారి ఆలయానికి చెందిన 14.27 ఎకరాల వ్యవసాయ భూమికి ఈ నెల 10వ తేదీన టెండర్లు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. టెండరు ఫారములు కావలసినవారు రూ.200 తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి పేరున ఏదేని జాతీయ బ్యాంకు నుండి డిడి సమర్పించాలన్నారు. శ్రీకోదండరామస్వామివారి ఆలయ అధికారుల నుంచి 9వ తేదీ సాయంత్రం 5 గంటలకు లోపు పొందవచ్చును. మిగిలిన వివరములు, షరతులు వేలంలో తెలియజేస్తామని పేర్కొన్నారు. వేలం ఒంటిమిట్ట శ్రీకోదండ రామస్వామి ఆలయ ఆవరణంలో నిర్వహిస్తామని తెలిపారు.

ప్రజాశక్తి - రాజంపేట

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. మంగళవారం ఆర్‌డిఒ కార్యాలయ ఆవరణ నుండి పాత బస్టాండు వరకు విద్యార్థులు, అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మేడా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పాత బస్టాండులో ఆయన మాట్లాడుతూ ఇప్పటికి 4 జన్మభూమి కార్యక్రమాల ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో కమిషనర్ రమణారెడ్డి, టిడిపి మహిళ అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సుధాకర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు సంజీవరావు, బాపనయ్యనాయుడు, మనుబోలు వెంకటసుబ్బయ్య, కృష్ణయ్య నాయుడు, మురళీ ఆచారి, లయన్ అబ్దుల్లా, లక్ష్మీనారాయణ, ఇషాక్, పాల ప్రకాష్, నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

ఈడిగపాలెంలో జన్మభూమిలో రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రితోనే సాధ్యమని కేంద్ర మాజీ మంత్రి అన్నయ్యగారి సాయి ప్రతాప్, ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఒ నాగరాజు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ ఇషాక్, లయన్ అబ్దుల్లా, లక్ష్మీనారాయణ, చంద్రమౌళి, మనుబోలు వెంకటేశ్వర్లు, బొబ్బూరి రాజా యాదవ్, బాసినేని వెంకటేశ్వర్లనాయుడు, వడ్డెర కె.వి.రమణ, మల్లెల సుబ్బరాయుడు, సూరి, హరి, ఎడిఇ సుబ్రమణ్యం, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాశినాయనలో...: గ్రామాలలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే జయరాములు, వైవీయూ పాలక మండలి సభ్యులు ఎన్‌డి విజయజ్యోతి అన్నారు. మండల పరిధిలోని అమగమంపల్లె, ఇటుకులపాడు గ్రామాలలో జన్మభూమి కార్యక్రమాలకు వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఇటుకులపాడులో తహశీల్దార్ ఉదయ్ సంతోష్, ఎంపిడిఒ బాల ఓబయ్య, ఎపిఒ చంద్రశేఖర్, ఎపిఎం ఆంజనేయులు, ఆర్ఐ మోహన్‌రాజు, సర్పంచ్ గురుమూర్తి, అమగంపల్లెలో ఎంపిడిఒ సుజన కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ అల్లాబకాస్, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.


రాజంపేట జన్మభూమిలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి

ఓబులవారిపల్లెలో...: మండలంలోని గద్దలరేవుపల్లె, బి.పి. రాచపల్లె గ్రామాలలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ఎంపిడిఒ వెంకటసుబ్బయ్య, తహశీల్దార్ నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ ఎడిఎస్ రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ హార్టికల్చర్ ద్వారా ప్రభుత్వ సబ్సిడీలను, స్కీమ్‌లను రైతులకు ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో పశువైద్య శాల సిబ్బంది, ఆరోగ్య వైద్యశాఖ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, హార్టికల్చర్, ఎంపిఇఒలు భరత్, సందీప్, అగ్రికల్చర్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ విజయభాస్కర్ వర్మ, జడ్‌పిటిసి రమణ, ఎంపిపి వెంకటేశ్వరరాజు, ఎంపిటిసి గునిపాటి రాయుడు, రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి విశ్వనాధనాయుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఒంటిమిట్టలో...: మండలంలోని గొల్లపల్లి, పెన్నపేరూరు గ్రామాలలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల తహసిల్దారు శిరీష, వెంకట ప్రసాద్, స్పెషల్ ఆఫీసర్ క్రిష్ణయ్య మండల అధికారులు, గొల్లపల్లి సర్పంచు శెట్టిపల్లి నరసింహులు, వీుజ సుబాన్ బాష, మండల నాయకులు జిల్లా అధికార ప్రతినిధి గడ్డం జనార్ధన్ రెడ్డి, నెహ్రూ యువ కేంద్ర స్టేట్ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య, సుబ్బానాయుడు, నంద కిశోర్, టక్కోలి శివారెడ్డిలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బద్వేలు మాజీ ఎమ్మెల్యే


పింఛను ప్రతాన్ని ఇస్తున్న విజయజ్యోతి

చిట్వేలిలో...: సమస్యలను ప్రజల వద్దకే వెళ్లి పరిష్కరించే లక్ష్యమే జన్మభూమి ముఖ్య ఉద్దేశ్యమని రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాధనాయుడు అన్నారు. మండలంలోని తిమ్మాయపాలెం, రాజు గుంట గ్రామాలలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మండల అధ్యక్షులు కెకె చౌదరి, కట్టా బాలాజీ, తహశీల్దార్ ప్రభాకర్‌రావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రవికుమార్‌రాజు, కో-ఆప్షన్ సభ్యులు గులాం బాష, తిమ్మాయపాలెం సర్పంచ్ వెంకటయ్య, మాజీ మండలాధ్యక్షుడు గుండయ్య నాయుడు, విద్యుత్ శాఖ అధికారి చలపతి, ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

బద్వేలులో...: ప్రజలు సమస్యల పరిష్కరించడమే జన్మభూమి లక్ష్యం అని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. 1, 2 వార్డులకు కలిపి వార్డు పరిధిలోని ఉర్దూ స్కూల్‌లో సభను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పార్ధ సారధి, రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్ మహబూబ్‌బాషా, మాజీ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు జహంగీర్‌బాషా, టిడిపి జిల్లా కార్యదర్శి ఝాన్సీ, కమీషనర్ శివరామిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు విజయలక్ష్మీ, గానుగపెంట సంధ్య, టిడిపి నాయకులు సింగరయ్య, ఆనంద్, ఎంబిసి రాష్ట్ర అధ్యక్షుడు బిసి రమణ, మైనార్టీ నాయకులు మహ్మద్‌గౌస్, ఎస్ఏ సత్తార్, కొంకుల రమణ పాల్గొన్నారు.

నందలూరులో...: సంక్షేమ పథకాల మార్గదర్శిని జన్మభూమి అని, సంక్షేమం-సంతృప్తి అనే నినాదంతో ముఖ్యమంత్రి ముందుకు వెళ్ళడం నిజమని ఆర్‌డిఒ వీరబ్రహ్మం, ఎంపిపి మేడా పద్మజ పేర్కొన్నారు. మండలంలోని ఆడపూరు గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు మేడా విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఆర్‌టిసి రీజనల్ చైర్మన్ యెద్దల సుబ్బరాయుడు, జడ్‌పిటిసి యల్లటూరు శివరామరాజు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సమ్మెట శివప్రసాద్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, తహశీల్దార్ దార్ల చంద్రశేఖర్, ఎంపిడిఒ మల్లీశ్వరి, ఇఒఆర్‌డి ప్రసాద్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లక్ష్మీనరసయ్య, రాజంపేట వ్యవసాయ కమిటీ ఉపాధ్యక్షులు తాటి సుబ్బరాయుడు, సీనియర్ టిడిపి నాయకులు జంగంశెట్టి సుబ్బయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు మున్వర్‌బాష, ఆడపూరు ఎంపిటిసి సౌజన్య, అధికారులు, ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న సుధాకర్

అనాథ పిల్లలకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - రాజంపేట

పట్టణంలోని బాలసదనంలో మంగళవారం వైసిపి బిసి సెల్ కన్వీనర్ పసుపులేటి సుధాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి ఆశయ సాధనలో భాగంగా పేద విద్యార్థులకు పండ్లు, పుస్తకాలు, విద్యాసామగ్రి అందిస్తున్నామన్నారు. నేడు యువనేత జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం ప్రజా సంకల్పయాత్ర చేపట్టారన్నారు. దారి పొడవునా జగన్‌మోహన్‌రెడ్డికి జన నీరా జనాలు పలుకుతున్నారన్నారు. ప్రజలు, నిరుద్యోగులు, చిరు ద్యోగులు తమ సమస్యలను జగన్‌మోహన్‌రెడ్డికి చెప్పి తాము అండగా ఉంటా మంటూ బాసట చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు పిచ్చయ్య, దుర్గయ్య, రవి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - రైల్వేకోడూరు

మార్చి 23వ తేదీ నుంచి జరగనున్న సిపిఐ 26వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జి.ఈశ్వరయ్య అన్నారు. మంగళవారం స్థానిక ఎన్‌జిఒ హోంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లా చరిత్రలో మొట్టమొదటి సారిగా సిపిఐ రాష్ట్ర మహాసభలు జరగడం మనందరికీ గర్వకారణమని తెలిపారు. కడపలో జరిగే ఈ మహాసభలను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కమ్యూనిస్టుల అపారమైన త్యాగాలతో ఉజ్జ్వల పోరాట ఘట్టాలతో పునీతమైన కడప గడ్డలో పార్టీ రాష్ట్ర మహాసభలు జరగడాన్ని అందరం ఆహ్వానిద్దామని పేర్కొన్నారు. కడప అంటే కక్షలు కార్పన్యాలేకాదు తేజోవంతమైన సంస్కృతిక వైభవానికి కూడా ఇది పురిటిగడ్డ అని అలాంటి గడ్డపై జరిగే మహాసభలను జయప్రదం చేస్తామని కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, సిపిఐ కార్యవర్గ సభ్యులు శ్రీ కృష్ణచైతన్య, ఎఐఎస్ఎఫ్ నాయకులు రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చెన్నయ్య, సుధాకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య

రోడ్డుపైకి ముగురు నీరు

ప్రజాశక్తి - ఓబులవారిపల్లె

మండలంలోని కొత్త మంగంపేట రోడ్డు నెంబర్ 1, 2 వద్ద సెలవేరులా మురుగునీరు కాలువ ప్రవహిస్తోంది. ఈ మురుగు నీరు ఇండ్లలో నుండి వస్తోంది. వీధి చివరి భాగంలో మురుగునీరు చేరేందుకు ఎటువంటి గుంత లేదు. అక్కడ నుండి మురుగునీరు పోయేందుకు పైపులైన్ కూడా లేదు. ఆ మురుగునీరు అంతా కడప-చెన్నై హైవే రోడ్డుపైకి రావడం వల్ల వాహనదారులు, పాదచారులకు చాల ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీరు నుండి దోమలు వృద్ధి చెందుతాయని వీటి వల్ల జ్వరాలు వచ్చే అవకాశం ఉందని గ్రామాలలో ప్రజల వాపోతున్నారు. పంచాయతీ అధికారులు, సర్పంచ్‌లు నిద్రమత్తులో జోగుతున్నారని గ్రామం నుంచి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ దారిగుండా సర్పంచ్ వెళుతుంటాడు సర్పంచ్ మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై అధికారులు స్పందించి డ్రెయినేజీని ఏర్పాటు చేస్తారని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. అధికారులు తక్షణం స్పందించి మురుగునీరు రాకుండా చూడాలని కోరుతున్నారు.

అనారోగ్యంతో గ్రామ నౌకరు మృతి

ప్రజాశక్తి - సిద్దవటం

మండల పరిధిలోని సిద్దవటం టౌన్ రెవెన్యూ గ్రామ నౌకరు రాంశెట్టి సుబ్బన్న (70) మృతి చెందాడు. గ్రామ నౌకరు సుబ్బన్న కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో ఉన్నారు. ఈయనకు హైదరాబాద్‌లో ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందారు. ఈయనకు ప్రభుత్వం నుంచి తక్షణ దహన సంస్కారాల కొరకు రూ.10 వేలు మృతిని భార్య భాగ్యమ్మకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ అందజేశారు. ఈయన మృతిపట్ల రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది సంతాపం తెలియజేశారు.

నేడు మాచుపల్లెకు ప్రభుత్వ విప్ రాక

ప్రజాశక్తి - సిద్దవటం

మండల పరిధిలోని మాచుపల్లె జన్మభూమి కార్యక్రమానికి ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి హాజరవుతారని మండల లాధ్యక్షులు నరసింహారెడ్డి తెలిపారు. బుధవారం 5వ విడత జన్మభూమికి టక్కోలు, మాచుపల్లెలో జరిగే జన్మభూమి కార్యక్రమంలో ఆయన హాజరవుతారన్నారు. మండల పరిధిలోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

ఘనంగా సీతారాముల కళ్యాణం



ప్రజాశక్తి - ఒంటిమిట్ట

మంగళవారం పౌర్ణమి సందర్భంగా శ్రీ కోదండరామాలయంలో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్ఛారణ, మంగళవాయిద్యాల నడుమ నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణం తిలకించారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అర్హులకే సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-బద్వేలు

పేదరికాన్ని రూపు మాపి ఆర్థిక సమానతను సాధించేందుకే చంద్రన్న సంక్షేమ పథకాలు దోహదపడుతున్నాయని టిడిపి నాయకులు కొలవలి వేణుగోపాల్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని అబ్బుసాహెబ్‌పేట గ్రామంలోని బిసి కాలనీలో చంద్రన్న సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ వెనుకబడిన కులాలు అయినటువంటి బిసిలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు బిసి సబ్‌ప్లాన్ కింద 10వేల కోట్ల రూపాయాల నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ప్రతి బిసి కులానికి ఫెడరేషన్లు ఏర్పాటు చేసి వారికి రుణాలు మంజూరు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన అన్నారు. విద్యా వికాసం ద్వారా బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఉన్నత విద్య, విదేశీ విద్య, గురుకులాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వెనుకబడిన కులాలు సంక్షేమ పథకాల ద్వారా సబ్సిడీ రుణాలను పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గొల్లపల్లి పుష్పరాజ్, కొమ్మురాజు శ్రీనివాసులు, ఉల్లాజి మురళి, పోదిలి రాజా, ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ కమిటీ సభ్యులు గొడుగునూరు క్రిష్ణ, బిసి నాయకులు గోగుల ప్రసాద్, రాధాక్రిష్ణ, గుర్రయ్య, రామసుబ్బయ్య పాల్గొన్నారు.

ఆరోపణలు రుజువు చేస్తే రాజీనామా : ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయరాములు

ప్రజాశక్తి - పోరుమామిళ్ళ

తాను నియోజకవర్గంలో కాంట్రాక్టు పనులకు సంబంధించి ఎవరి వద్దనైనా పర్సంటేజీ తీసుకున్నట్లు రుజువు చేస్తే రాజీనామా చేస్తానని బద్వేలు ఎమ్మెల్యే జయరాములు అన్నారు. మంగళవారం మండలంలోని పుల్లీడు సంచర్ల పంచాయతీలో జన్మభూమి కార్యక్రమాన్ని తహశీల్దార్ శేషా రాంసింగ్, ఎంపిడిఒ రామకృష్ణయ్య ఆధ్వర్యంలో రెండు బృందాలుగా విడిపోయి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జయరాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేలు, పోరుమామిళ్లకు సంబంధించిన రోడ్డు విస్తరణ పనులకు పర్సంటేజీ తీసుకొన్నానని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నాపై ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం పేద ప్రజలను ఆదుకోవడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఎవరికైనా భూ సమస్యలు, ఆన్‌లైన్ పరిధిలో సమస్యలుంటే జన్మభూమిలో అధికారులకు అర్జీలు ఇచ్చి పరిష్కారం చుకోవాలన్నారు. అనంతరం ప్రజలకు చంద్రన్న కానుకలను, రేషన్ కార్డులను, పింఛన్‌లను కొందమందికి ఆయన చేతులు మీదుగా అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ శేషా రాంసింగ్, ఎంపిడిఒ రామకృష్ణయ్య, ఎఒ రామాంజులరెడ్డి, ఇఒపిఆర్‌డి ముజఫర్ రహీమ్, టేకూరుపేట సర్పంచ్ భైరవప్రసాద్‌లు పాల్గొన్నారు.

సేవాభావంతోనే విద్యాభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - చిట్వేలి

చిట్వేలి వంటి మారుమూల ప్రాంతంలో సేవాభావంతో పాఠశాల స్థాపించడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాంసం ఉత్పత్తుల అభివృద్ధి చైర్మన్ చంద్రదండు ప్రకాష్ అన్నారు. మంగళవారం ఆయన చిట్వేలిలోని శ్రీసాయి వికాష్ విద్యా సంస్థలను సందర్శించి తిరుమల విశ్వనాథం, విద్యా సంస్థల కరస్పాండెంట్ తిరుమలరెడ్డయ్య నాయుడులు ఆయనకు సన్మానం నిర్వహించారు. విద్యా సంస్థలలోనే హాస్టల్ గదులను, భోజనశాలలను పరిశీలించడం జరిగింది. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అభ్యసించేలా సేవా భావంతో విద్యా సంస్థలను విస్తరించాలని ప్రకాష్‌నాయుడు సూచించారు. అనంతరం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు సమ్మెట వీరాంజనరాజు, జన్మభూమి కమిటీ సభ్యులు గూడూరు నాగరాజు, ఆయనను సత్కరించడం జరిగింది. బాలురెడ్డయ్య నాయుడు పాల్గొన్నారు.



ప్రకాష్‌నాయుడును సన్మానిస్తున్నవిద్యా సంస్థల అధినేతలు

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కలసపాడు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని బద్వేలు ఎమ్మెల్యే జయరాములు అన్నారు. మంగళవారం మండలంలోని తంబళ్ళపల్లె జన్మభూమిలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇంతవరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటు చేశామని ప్రజలు వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మైథిలీ, స్పెషల్ ఆఫీసర్ శివ ప్రసాద్, తహశీల్దార్ నాగేంద్ర, ఇఒపిఆర్‌డి జాన్‌వెస్లీ, పశు వైద్యశాఖ అధికారి చెన్నారెడ్డి, సిడిపిఒ హేమావతి, అగ్రికల్చర్ అధికారి కృష్ణ మూర్తి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ ఓబన్న, పంచాయతీరాజ్ ఎఇ వెంకటరత్నం, విద్యుత్ శాఖ ఎఇ వెంకటసుబ్బయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు భాస్కర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

సిద్దవటంలో...: ప్రజల కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య కోరారు. మండలంలోని లింగంపల్లె, కడపాయపల్లెలో జన్మభూమి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని శాఖలకు సంబంధించి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. ముఖ్యంగా తల్లిబిడ్డ ఆరోగ్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వసతులు కల్పిస్తూ వారి ఆరోగ్యానికి పాటు పడుతుందన్నారు. గ్రామాలలో సిసి రోడ్లు, శ్మశానాలకు, ప్రహరి గోడలు, కాలువలు, ఇంక మరికొన్ని సదుపాయాలు కల్పించారన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వెంకట సుబ్బారెడ్డి, ఎంపిడిఒ జయసింహా, తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిపి ఆర్.నరసింహారెడ్డి, ఎంపిటిసి సభ్యుడు నాగమునిరెడ్డి, సర్పంచ్‌లు లక్ష్మీదేవి, విస్తరణ అధికారి సుధీర్‌కుమార్, ఎంఇఒ హేమలత, ఇఒపిఆర్‌డి సోమశేఖర్‌రెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ళలో...: పట్టణంలోని సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులు అంబేద్కర్ సర్కిల్ నుండి గాంధీ బొమ్మ విగ్రహం వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జయరాములు, తహశీల్దార్ శేష రాంసింగ్, ఎంపిడిఒ రామకృష్ణయ్యలు హాజరయ్యారు. అంబేద్కర్ సర్కిల్‌లో విద్యార్థులు మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సి హాస్టల్ వార్డెన్ బాలరాజు, ఎస్సి బాలికల హాస్టల్ సుకన్యకుమారి, ఎస్‌టిసి రెసిరెన్షి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆదినారాయణ, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటలతోనే ఆనందం

ప్రజాశక్తి - నందలూరు

విద్యార్థులు విద్యతో పాటు ఆటలలో రాణించినప్పుడే వారిలో ఆనందం కలుగుతుందని మండల వైసిపి అధ్యక్షులు సిద్దవరం గోపిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అరవపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్వర్గాంధ్ర మదర్‌ల్యాండ్ విక్టరీ స్పాట్ గ్రూప్ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు వేపగుంట సామ్రాజ్ నిర్వహించిన వాలీబాల్ పోటీలను బాలుర రాజంపేట పార్లమెంట్ స్థాయి ఉన్నత పాఠశాలల వాలీబాల్ పోటీలను గోపిరెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా గ్రీష్మంత్‌రెడ్డి, అభిషేక్, వంశీ, సౌందర్యరాజన్, ఎన్ఎస్ అమర, కార్తిక్, హర్షవర్దన్, పెంచలయ్య, మహమ్మద్, మున్నాలు వ్యవహరించారు. వాలీ బాల్ పోటీలలో నందలూరు జిల్లా పరిషత్ పాఠశాల ప్రథమ, మంటపంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ విజేతలుగా నిలిచారని సామ్రాజ్ తెలిపారు. కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు అరిగెల దినేష్, గీతాల నరసింహారెడ్డి, గొబ్బిళ్ళ త్రినాద్, పసతల గంగయ్య, మాబాషా, పుత్తా శంకర్, విశ్రాంత లోకోపైలెట్ భాస్కరయ్యలు పాల్గొన్నారు. నేడు రాజంపేట పార్లమెంట్ స్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు (బాలికలు) కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు సామ్రాజ్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న గోపిరెడ్డి

41 దళిత కుటుంబాలకు ఇంటి పట్టాలు

ప్రజాశక్తి - కలసపాడు

లింగారెడ్డిపల్లె గ్రామ పంచాయతీలోని హృదయపేట ఎస్‌సి కాలనీలో ఉన్న సుమారు 41 దళిత కుటుంబాలకు సిఎం చంద్రబాబునాయుడు చేతులు మీదుగా పులివెందుల బహిరంగ సభలో ఇంటి పట్టాలు తీసుకోం టున్నట్లు విఆర్‌ఒ రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం గ్రామంలోని ఎస్‌సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సగిలి డేవిడ్‌తో పట్టాల విషయంపై చర్చించారు. అనంతరం ఈ 41 మంది పట్టాదారులను చంద్రబాబునాయుడు బహిరంగ సభకు తీసుకువెళ్లటకు కావాల్సిన ఏర్పాట్లను తయారు చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సగిలి డేవిడ్, నేలటూరి జోగి, సగిలి సిద్దయ్య, చంద్రయ్య, విఆర్‌ఎలు భాష, రవి, సగిలి ఫ్రాన్సిస్‌లు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి పంపిణీ

ప్రజాశక్తి - రైల్వేకోడూరు

స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాధనాయుడు ఇద్దరు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబులవారిపల్లె మండలం గాదెలకు చెందిన పూలమనేని బుల్లయ్యకు రూ.2.40 లక్షలు, కోడూరు మండలానికి చెందిన మద్దెన సుబ్బరామయ్యకు రూ.30 వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైందని ఆయన తెలిపారు. ఆర్థిక స్తోమతలేని పేదలు వైద్య ఖర్చుల బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొంటే వారికి మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బత్తిన గంగయ్యయాదవ్, సురేష్‌వర్మ, సర్పంచ్ రవికుమార్‌రాజు, మాజీ సర్పంచ్ గడికోట సుబ్బరాయుడులు పాల్గొన్నారు.

మహిళపై దాడి


ప్రజాశక్తి - మైదుకూరు

మండలంలోని శెట్టివారిపల్లెకు చెందిన ఒక మహిళపై అదే గ్రామానికి చెందిన ఒక యువకుడు దాడి చేసిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. మైదుకూరు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపిన వివరాల మేరకు.....శెట్టివారిపల్లెకు చెందిన నాగిపోగు లక్ష్మీనరసమ్మ జన్మభూమి కార్యక్రమం సందర్భంగా ఫ్లెక్సీలను తమ వీధిలో ఏర్పాటు చేశారు. అదే కాలనీకి చెందిన పందింటి రమేష్, పందింటి రాజశేఖర్ తన అనుచరులతో మోటార్‌బైకుల్లో వచ్చి దాడిచేశారు. ఈ దాడిలో నర్సమ్మకు తీవ్ర రక్త గాయాలు అయ్యాయి.. అడ్డుకోబోయిన బంధువులపై కూడా దాడి చేశారు..తన భర్త టిడిపి సానుభూతి పరుడన్న కారణంతోనే దాడికి పాల్పడినట్లు నర్సమ్మ ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ఘటనపై దర్యాప్తు చేపడుతున్నామని చెప్పారు.

విద్యా సామగ్రి పంపిణీ : యుటిఎఫ్

ప్రజాశక్తి - నందలూరు

2018 సంవత్సరం మార్చి నెలలో జరగబోవు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ (విద్యాసామగ్రి)ని మంగళవారం యుటిఎఫ్ నాయకులు విద్యార్థులకు పంపిణి చేశారు. నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, యుటిఎఫ్ నాయకులు రౌఫ్‌బాషా, శివవరప్రసాద్, ప్రేమ్‌కుమార్, రమేష్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థుల కోసం మాదిరి ప్రశ్నా పత్రాలతో కూడిన ఆల్‌ఇన్ ఒన్ పుస్తకం తయారు చేసి విద్యార్థులకు అందజేస్తున్నామని అన్నారు. ఇందులోని ప్రశ్నలు ప్రతి సంవత్సరం 70 శాతం దాకా వస్తున్నాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకుడు రామిరెడ్డి, మారెళ్ళ శీను, పిచ్చయ్య, హరి, శ్యామ్యూల్, కృపానందం, విద్యార్థులు, ఇతరులు పాల్గొన్నారు.



ప్రజల సంక్షేమమే సిఎం ధ్యేయం



చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్న మేడా, సాయిప్రతాప్

ప్రజాశక్తి - వీరబల్లి

ప్రజల సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని రాజంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ మేడా మల్లిఖార్జునరెడ్డి, మాజీ కేంద్రమంత్రి సాయిప్రతాప్ తెలిపారు. మంగళవారం 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని సానిపాయిలో ప్రారంభించారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కా గృహాలు మంజూరు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా టిడిపి అధ్యక్షురాలు మల్లేల శ్రీవాణి, మండల టిడిపి అధ్యక్షులు వీరనాగిరెడ్డి, ఎంపిపి స్వప్న, సర్పంచ్ జనార్ధన్ నాయుడు, ఎంపిడిఒ జనార్ధన్‌రావు, ప్రత్యేక అధికారి మురళీధర్‌రెడ్డి, తహశీల్దార్ నారాయణరెడ్డి, ఎంపిటిసి సుశీల, స్థానిక నాయకులు సీతారామరాజు, రమణ, గుగ్గుళ్ళ రమణ, కుళాయిరెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

పులివెందులలో.... మొక్కుబడిగా జన్మభూమి

పులివెందుల పట్టణ, మండల పరిధిలో మంగళవారం నిర్వహించిన ఐదో విడత జన్మహూమి –మా ఊరు గ్రామ సభలు మొక్కుబడిగా సాగాయి. పట్టణ పరిధిలో పెద్దరంగాపురం, మండల పరిధిలో అచ్చవెళ్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఆయా సభల్లో జన్మభూమి సందేశాన్ని చదివి వినిపించడం, పింఛన్లు అందజేయడం మినహా కొత్తదనం కనిపించలేదు.చాలా మంది వృద్ధులు తమకు రాలేదంటూ జన్మభూమి అధికారులకు అర్జీలు సమర్పించుకున్నారు. అర్జీలు పరిశీలించి అర్హులైన వారికి పింఛన్ సౌకర్యం కల్పిస్తామని అధికారులు భరోసా ఇచ్చారు.

రాయచోటిలో...

ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి, టిడిపి నేత ప్రసాద్‌బాబులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డులో 5వ విడత జన్మభూమిలో భాగంగా 1, 2, 3, 31 వార్డులకు సంబంధించిన గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నసిబూన్‌ఖానం, కో ఆప్షన్ సభ్యులు సలావుద్దీన్, బొగ్గుల బాషా, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌రాజు, డిఇ సుబ్రమణ్యం, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎస్‌కె హుసేన్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందాదుల్లా, ఖాదర్‌వలి, జానం రవీ, కౌన్సిలర్లు ఆనంద్‌రెడ్డి పాల్గొన్నారు.

పింఛను రాలేదని మహిళ ఆవేదన

షికారిపాళెంకు చెందిన వితంతు మహిళ మంగమ్మ తన భర్త మూడు నెలల ముందు మరణించాడని వితంతు పింఛన్ మంజూరు చేయాలని జన్మభూమిలో కోరింది. పింఛను మంజూరు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి హామీ ఇచ్చారు.

సుండుపల్లెలో...

పేదల ప్రజల అబివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ పని చేస్తుందని రాజంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ మేడా మల్లిఖార్జునరెడ్డి, కేంద్ర మాజీ మంత్రి ఎ. సాయిత్రాప్‌లు అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నగొల్లపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో జన్మభూమి–మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మల్లేల శ్రీవాణి, మండల టిడిపి నాయకులు శివారెడ్డి, తహశీల్దార్ సుబ్రమణ్యంరెడ్డి, స్పెషల్ ఆసీసర్ రంగయ్య పాల్గొన్నారు.

రామాపురంలో...

మండలంలోని కుమ్మరపల్లె పంచాయతీలో మంగళవారం జన్మభూమి–మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి టిడిపి ఇన్‌చార్జి ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు టిడిపి ప్రభుత్వం అండగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ ఎం. రమేష్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపిటిసి శ్రీదేవి, తహశీల్దార్ దేవళానాయక్, ఎంపిడిఒ అబ్దుల్ రహీం, ఎంఇఒ రామకృష్ణుడు పాల్గొన్నారు. నీలకంఠ్రావుపేటలో ఎస్సీ బాలికల వసతి గృహం నుండి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

లక్కిరెడ్డిపల్లెలో...

మండల కేంద్రంలోని పందిళ్ళపల్లె గ్రామంలో 5వ విడత జన్మభూమి–మా ఊరు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు, గ్రామంలో చేపట్టిన పనుల వివరాలను మండల స్పెషల్ ఆఫీసర్ శివప్రసాద్, ఎంపిడిఒ రవికుమార్‌రెడ్డి, తహశీల్దార్ వెంకటరమణ వివరించారు. కార్యక్రమంలో ఎంఇఒ చక్రేనాయక్, సూపరింటెండెంట్ హైదర్‌వలి, ఎంపిటిసి రాజేంద్రారెడ్డి, సర్పంచ్ లక్షుమమ్మ, మాజీ కో ఆప్షన్ సభ్యులు అజంతుల్లా, డాక్టర్ రియాజ్‌బేగ్, శిరీషా, ఎఒ అన్నారెడ్డి, ఎపిఒ సుధా రాణి, ఎపిఎం శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు మూడు రోడ్ల కూడలి నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు విద్యార్థులు ర్యాలీ చేపట్టారు.

గాలివీడులో ...

మండలంలో రెండు టీములుగా జన్మభూమి మా ఊరు గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. మంగళవారం మొదటి రోజు కొర్లకుంటలో జన్మభూమిలో ఎంపిడిఒ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు. 35 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వెలిగల్లు కమిటి హాల్ నందు సర్పంచ్ చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించగా 35 దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ భవానీ పేర్కొన్నారు. కార్యక్రమంలో టిఎస్ మహబూబ్‌బాషా, మాజీ జిల్లా వక్ప్ బోర్డు మెంబర్, వైద్య, ఐసిడిఎస్, ఆర్‌డబ్ల్యూఎస్, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో...

మంగళవారం మండలంలోని ఇప్పపెంట పంచాయతీ పరిధిలో ఎంపిపి దొండపాటి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రామచంద్రారెడ్డి, డిటి అనురాధ, ఎంఇఒ నాగ మునిరెడ్డి, మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు గంధం మోహన్‌బాబు, సర్పంచ్ రమణ, మండల ఉపాధ్యక్షులు శారద, ఎంపిటిసి సుబ్బలక్షుమ్మ, బుజ్జమ్మ పాల్గొన్నారు.



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు

గర్భిణులకు శ్రీమంతం

ప్రజాశక్తి - గాలివీడు

అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో గర్భిణులకు వెలిగల్లు కమ్యూనిటీ హాల్ నందు మంగళవారం తహశీల్దార్ భవానీ, సర్పంచ్ చంద్రారెడ్డి శ్రీమంతాలు నిర్వహించారు. సాధారణ ఫలాలు, ఐరన్ శాతం ఉండే మాత్రలు అందజేశారు. బాలింతలకు ఆహార పదార్థాలు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గర్భిణులు సుఖ ప్రసవం అయ్యేందుకు తగిన ఆహారం తీసుకొంటూ, వైద్యుల సూచనలు పాటించాల న్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.



శ్రీమంతంలో పాల్గొన్న తహశీల్దార్, సర్పంచ్

రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌కు ఎంపిక

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఎస్.వనజ జిల్లా స్థాయిలో జరిగిన సైన్స్‌ఫేర్‌లో వాటర్ లెవెల్ ఇండికేటింగ్ అలారమ్ అన్ని అంశంలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎస్‌వి మురళీమోహన్ మాట్లాడుతూ ప్రతి నీటి బొట్టును పొదును చేయాలన్న ఉద్దేశంతో ట్యాంక్ నిండిన వెంటనే అలారం మోగే విధంగా ప్రాజెక్టు తయారు చేసి రాష్ట్రస్థాయికి వనజ ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు ఎం. రామచంద్రయ్య, పి. మురళిమోహన్, పి. వెంకటసుబ్బయ్య, నాగిరెడ్డిలను అభినందించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శ పాళెం మహేష్ బాబు, ఉపాధ్యాయులు రవికుమార్, సుబ్బరాయుడు, నజిమున్నీసా, రుద్రమూర్తియాదవ్ పాల్గొన్నారు.

కృష్ణా జలాలు వైఎస్ఆర్ చలువే

ప్రజాశక్తి - వేముల

పులివెందుల నియోజకవర్గంలోని పైడిపాళెం ప్రాజెక్టుకు, సిబిఆర్ డ్యాంకు కృష్ణా జలాలు రావడం వెనుక దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కృషి ఫలితమేనని జడ్‌పిటిసి సభ్యులు మరకా శివక్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. గండికోట నుండి సిబిఆర్ డ్యాంకు 5 ఎత్తిపోతల పథకాల పనులను వైఎస్ఆర్ 85 శాతం పూర్తి చేశారని, అనంతరం పైడిపాళెం ప్రాజెక్టులు ఆయన మరణానంతరం 15 శాతం పూర్తికి 8 సంవత్సరాలు పట్టిందని తెలిపారు. టిడిపి ప్రభుత్వం, నాయకులు గొప్పగా చెప్పుకొంటున్నారని, ఇది సిగ్గుచేటని అన్నారు. వాస్తవాలు తెలుసుకోవాలని టిడిపి నాయకులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ ఆంజినేయులు, ఎంపిటిసి మల్‌రెడ్డి, రైతు నాయకుడు వెంకటనారాయణ, రాఘవరెడ్డి, యువజన నాయకులు సదాశివారెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్‌పిటిసి మరకా శివక్రిష్ణారెడ్డి

జిఎన్ఎస్ఎస్ ఫేస్-2కు పాతరే!

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిఎన్‌ఎస్‌ఎస్ ఫేజ్–2ను ఏడు ప్యాకేజీలుగా విభజించింది. ప్రభుత్వం రూ.2,180 కోట్లతో ఆమోదించింది. ఇప్పటికి 16 శాతం పనుల్ని పూర్తి చేసింది. మూడవ ప్యాకేజీ మినహా మిగిలిన ఆరు ప్యాకేజీలు గిట్టుబాటు కాలేదనే నెపంతో గుత్తేదారులు పనులు చేపట్టకపోవడంతో రద్దు చేసింది. ఒకటి, రెండు ప్యాకేజీ పనులకు రూ.980 కోట్లతో రివైజ్డ్‌ప్రతిపాదనలను పంపించింది. కొత్త ఎస్ఎస్‌ఆర్ రేట్ల ప్రకారం మిగిలిన 1, 2, 4, 5, 6 ప్యాకేజీలకు కొత్త ధరల రివైజ్‌పై గ్రహణం ఏర్పడింది. ఫేజ్–2 పనులు చేపడితే 2.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుంది. చిత్తూరు జిల్లాలో 1.5 లక్షల ఎకరాలు, కడపలో 1.2 లక్షల ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 1150 ఎకరాల ఆయకట్టు అందుబాటులోకి రానుంది. ఫేజ్–2 పనుల్లో ఫారెస్టు క్లియరెన్స్ ఆయకట్టు భవితను ప్రశ్నార్థకం చేస్తోంది. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల నుంచి క్లియరెన్స్‌కు దశాబ్దాల సమయం తీసుకుంటోంది. ఫేజ్–1లోని కీలకమైన అవుకు టన్నెల్ పనులు పూర్తి చేయడం తలకు మించిన భారంగా మారింది. 2017 ఆగష్టు నాటికి టన్నెల్ పనుల్ని పూర్తి చేయడం వాయిదా పడుతూనే ఉంది. ఇప్పటికి ఒక టన్నెల్‌ను మాత్రమే పూర్తి చేసింది. మిగిలిన టన్నెల్ పనులు పూర్తి చేయడం సాధ్యమయ్యే అవకా శాలు లేవని తెలుస్తోంది. జిల్లాకు రావాల్సిన కృష్ణాజలాల వాటాకు కోత పడుతోంది. ఫలితంగా కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు చెందిన 2.5 లక్షల ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారింది. 2016 మే ఏడున సర్వరాయసాగర్‌ను సిఎం పరిశీలించి, 2017 యేడాది నాటికి నీళ్లి స్తామని హామీనిచ్చిచ్చారు.

2017 డిసెంబర్‌లో సర్వరాయసాగర్‌కు నీటివిడుదలపై సందిగ్ధత నెలకొంది. వామికొండ, సర్వరాయసాగర్ పరిధిలోని 24 వేల ఎకరాల ఆయకట్టు సాగు ప్రశ్నార్థకంగా మారింది. డిస్ట్రీబ్యూటరీలు, సప్లయ్ చానళ్ల నిర్మాణానికి రూ.40 కోట్ల నిధులు అవసరమని తెలుస్తోంది. వామికొండ రిజార్వయర్‌కు రూ.15 కోట్లతో సప్లయ్ ఛానళ్లను ఏర్పాటు చేయాల్సి ఉంది. గండికోట పరిధిలో రిజర్వాయర్ల పరిధిలో డిస్ట్రీబ్యూటరీలు, పెద్ద కాలువలు, అనుబంధ కాల్వలపై 74 వేల ఎకరాల ఆయకట్టు సాగు ప్రశ్నార్థకంగా మారింది. జికెఎల్‌ఐ డిస్ట్రీబ్యూటరీస్ కింద 20 వేల ఎకరాలు, సిబిఆర్ కింద 20 వేల ఎకరాలు, సిబిఆర్, పిబిసి కింద 18 ఎత్తిపోతల పనులు నత్తకునడక నేర్పుతున్నాయి. ఎత్తిపోతల పథకాల కింద 59,500 ఎకరాలకు సాగునీరందించాల్సి ఉంది. గ్రావిటీ ద్వారా 24 వేల ఎకరాలకు నీటి సదుపాయ ఉంది. పార్నపల్లి ప్రాంతం నుంచి ఏడు ఎత్తి పోతల పథకాల పనుల్ని పూర్తిచేసింది. ఇదేతరహాలో ఐదు ఎత్తిపోతల పథకాలు వివిధ దశల్లో ఉన్నాయి. మరో ఆరు ఎత్తిపోతల పథకాలు ప్రారంభ దశను దాటడం లేదు.

పిబిసి కాల్వల్లో రెండు క్లోజింగ్‌నకు గురవడం, మిగిలిన మూడు కాల్వ పనుల్ని నిలిపేసింది. రూ.150 కోట్లతో మైలవరం ఉత్తర, దక్షిణ కాల్వ ఆధునీకరణను చేపట్టింది. ఉత్తకాల్వకు చెందిన రూ.3.37 కోట్లు విడుదల ప్రశ్నార్థకంగా మారింది. దక్షిణకాల్వ ఆధునికీకరణ కింద రూ.73 కోట్ల కేటాయింపులకు రూ.49.09 కోట్ల విలువ చేసే పనుల్ని పూర్తిచేసింది. బ్రహ్మంసాగర్ కింద 1.77 లక్షల ఎకరాలకు నీరందించాల్సి ఉంది. 1.27 లక్షల ఎకరాలకు మాత్రమే నీటి సదుపాయం ఉంది. వెలిగల్లు, ఝరికోన, అన్నమయ్య రిజర్వాయర్ల పరిధిలో కాల్వలు ఏర్పాటుకు నోచుకోలేదు. గండికోట ఎత్తిపోతల పథకంలో భాగమైన పిబిసికి పరిధిలో 41 వేల ఎకరాలు, సర్వరాయసాగర్, వామికొండ కింద 24 వేల ఎకరాలు, వెలిగల్లు కింద 24 వేల ఎకరాలు, బ్రహ్మంసాగర్ కింద 24 వేలు, అన్నమయ్య కింద 13 వేల నుంచి 24 వేల ఎకరాల వెరసి లక్షలాది ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ ప్రశ్నార్థకంగా మారింది. దీనికితోడు గండికోట, సోలార్ నిర్వాసితుల సమస్య పీఠముడి పడింది. ప్రభుత్వ నిర్లక్ష్యం, ఇంజినీర్ల అంచనాలు తప్పడం శాపంగా మారింది. పులివెందుల పర్యటన సందర్భంగా గండికోట, సోలార్ నిర్వాసితులు, సప్లయ్‌ఛానళ్ల నిర్మాణానికి నిధులు కేటాయింపునకు ప్రజాప్రతినిధులు పట్టుబట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సిఎం గారూ.. జిల్లాపై వివక్ష వీడండి

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.నజీర్ అహ్మద్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.నజీర్ అహ్మద్

ప్రజాశక్తి - కడప

అన్ని విషయాల్లో కడప జిల్లాను ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని, ముఖ్యమంత్రిగారూ ఇకనైనా జిల్లాపై వివక్ష మాని చిత్తశుద్ధితో జిల్లా అభివృద్ధికి పాటుపడాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.నజీర్ అహ్మద్, పిసిసి ప్రధాన కార్యదర్శి సత్తార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత పవిత్రమైన అసెంబ్లీలో 175 మంది శాసనసభ్యుల సమక్షంలో అన్ని జిల్లాలను సమానంగా అభివృద్ధి చేస్తానని ప్రతిజ్ఞ చేసింది మరిచారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కడపజిల్లా కూడా ఉందనే విషయం మరచిపోయారా అని అన్నారు. జిల్లాకు ఉక్కు పరిశ్రమ, ఉర్దూ యూనివర్శిటీ, ఫుడ్ పార్కు, టెక్స్‌టైల్స్ పార్కు, ఖనిజ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి, కొత్తగా సిమెంట్ పరిశ్రమలు తీసుకొస్తామని ఆ రోజు చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. యునానీ మెడికల్ కళాశాల, యునాని యూనివర్శిటీ, యునాని రీసెర్చ్ సెంటర్లకు, మౌలానా ఆజాద్ యూనివర్శిటీకి కడపలో స్థలాలు కేటాయించినా కూడా అవి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. ఉక్కు పరిశ్రమ విషయమై కడపలో గల నాలుగు సంవత్సరాలుగా ఎన్నో రకాల ఉద్యమాలు జరుగుతున్నాయన్నారు. కానీ చట్ట ప్రకారం రావాల్సిన ఉక్కు పరిశ్రమ గురించి మీరు ఏమాత్రం స్పందించడం లేదన్నారు. విమానాశ్రయ స్థాయిని అంతర్జాతీయ స్థాయికి పెంచినప్పుడే హజ్‌హౌస్‌కు సార్థకత ఉంటుందన్నారు. అభివృద్ధి చేయలని నీకు చిత్తశుద్ధి ఉంటే ఉక్కు పరిశ్రమతో పాటూ మీరు అసెంబ్లీలో ప్రకటించిన వాటిపై స్పష్టమైన ప్రకటన చేసి జిల్లాపై ఎలాంటి వివక్ష లేదని నిరూపించుకోవాలని కాంగ్రెస్‌గా తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. విలేకరుల సమావేశంలో పిసిసి జాయింట్ సెక్రటరి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా మహిళా చైర్మన్ సుజాతా రెడ్డి, డిసిసి కార్యదర్శి జె.నాగరాజు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కమల్‌ప్రభాన్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షాషవల్లి, కార్యదర్శి నరేంద్రనాథ్, రవిశంకర్, ఆయూబ్, ఖయ్యూం పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న పెద్దన్న

ప్రచార ఆర్భాటమే

ప్రజాశక్తి - కడప

ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ఒట్టి ప్రచార ఆర్భాటమే తప్ప పేదలకు ఒరిగిందేమీ లేదని పిసిసి బిసి సెల్ కన్వీనర్ పగిడాల పెద్దన్న విమర్శించారు. మంగళవారం నగరంలోని 11వ డివిజన్‌లోని అంబేద్కర్ భవన్‌లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. రోడ్లు, డ్రైనేజి కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర బిసి సెల్ కన్వీనర్ పెద్దన్న ఆధ్వర్యంలో డివిజన్ మహిళలు, వృద్ధులు జన్మభూమిలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమిలో తహశీల్దారు, డిఇ తప్ప అధికారులెవ్వరూ పాల్గొనలేదన్నారు. జన్మభూమి కార్యక్రమం కేవలం ప్రచారం కోసం తప్ప ప్రజలకు మేలు చేస్తామన్న ఉద్దేశంతో నిర్వహించడం లేదన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ జిల్లా సేవాదళ్ చైర్మన్ చార్లెస్,క్రిష్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు విజయభాస్కర్, మైనార్టీ నాయకులు ఎజాజ్ అహ్మద్, మృత్యుంజయకుంట మహిళలు, వృద్ధులు ఉన్నారు.


రికార్డులను తనిఖీ చేస్తున్న జడ్జి

క్రమశిక్షణతో శిక్షా కాలం పూర్తి

డిఎల్‌ఎస్‌ఎ సెక్రటరి, జడ్జి యు.యు.ప్రసాద్

ప్రజాశక్తి - కడప

తెలిసో తెలియకో తప్పిదాలు చేసి జైలుకు వచ్చిన ఖైదీ క్రమశిక్షణతో మెలిగి శిక్షాకాలాన్ని పూర్తిచేసుకుని బయటికి వెళ్లాలని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ (డిఎల్‌ఎస్‌ఎ) సెక్రటరి, సీనియర్ సివిల్ జడ్జి యు.యు.ప్రసాద్ సూచించారు. మంగళవారం సెంట్రల్ జైలును ఆయన సందర్శించారు. ఫైళ్లను, రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడున్న ఖైదీలతో, ప్యారాలీగల్ వాలంటీర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఉచిత న్యాయ సాయం, లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987, ప్యారాలీగ్ వాటంటరీలు, ప్యానల్ లాయర్ల, లీగల్ ఎయిడ్ క్లీనిక్ విధులు, అప్పీల్స్, సూరిటీలపై అవగాహన కల్పించారు. శిక్షాకాలం పూర్తయి బయటికి వచ్చిన తరువాత ప్రశాంత జీవితాన్ని గడపాలని సూచించారు. కార్యక్రమంలో సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ లక్ష్మినరసయ్య, డిప్యూటీ సూపరింటెండెంట్స్ వెంకట్‌రాజు, గాదనాయక్ పాల్గొన్నారు.

సిఎం పర్యటన వివరాలు..

ప్రజాశక్తి - కడప

ఈ నెల 3న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా పర్యటన అధికారికంగా ఖరారైంది. ఉదయం 11.10 గంటలకు కడప విమానాశ్రయం చేరుకుంటారు. హెలీకాప్టర్‌లో బయలుదేరి 11.40 గంటలకు లింగాల మండలం పార్నపల్లిలో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్‌లో దిగుతారు. మధ్యాహ్నం 12.00 గంటలకు లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి గండికోట నుంచి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేస్తారు. మధ్యాహ్నం 1.30 గంటలకు డెలివరి సిస్టన్ పాయింట్ వద్ద నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి పార్నపల్లిలోని హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి 1.55 గంటలకు పులివెం దులలోని హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి మధ్యాహ్నం రెండు గంటలకు పులివెందుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ధ్యాన్‌చంద్ ప్లేగ్రౌండ్ చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన జన్మభూమి -మా ఊరు కార్యక్రమంలో సిఎం పాల్గొంటారు. 4.40 గంటలకు అక్కడి నుంచి హెలీకాప్టర్‌లో బయలుదేరి 5.10 గంటలకు కడప విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి సాయంత్రం 5.15 గంటలకు ప్రత్యేక విమానంలో ఆరు గంటలకు గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 6.30 గంటలకు తన స్వగృహానికి వెళతారు.

ధనార్జనే ధ్యేయంగా పాలన : వైసిపి

ప్రజాశక్తి - కడప


సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ధనార్జనే ధ్యేయంగా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడి పాలన సాగుతోందని, పేదల సంక్షేమం పూర్తిగా విస్మరించారని వైసిపి నగర అధ్యక్షులు సునీల్‌కుమార్, యువజన విభాగం అధ్యక్షులు దేవిరెడ్డి ఆదిత్య, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు ఘాటుగా విమర్శించారు. మంగళవారం సాయంత్రం స్థానిక వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజల కష్టనష్టాలు, ఇబ్బందులు స్వయంగా అడిగి తెసులుకునేందుకు వైసిపి రాష్ట్ర అధ్యక్షులు, ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేస్తున్నారన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేని టిడిపి నాయకులు వీరశివారెడ్డి జగన్‌ది దొంగపాదయాత్ర అని అనడం సిగ్గుచేటన్నారు. కమలాపురం నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న ఎంఎల్ఎ పి.రవీంద్రనాథరెడ్డిని విమర్శించడం సరికాదన్నారు. ఈ నెల 3న జన్మభూమిలో పాల్గొనేందుకు సిఎం చంద్రబాబునాయుడు జిల్లాకు వస్తున్నారని, నీకు సత్తా ఉంటే కమలాపురం నియోజవర్గం అభివృద్ధికి కనీసం ఒక్క రూపాయి అయినా సిఎం నుంచి నిధులు కేటాయించుకోవాలని వీరశివారెడ్డికి సవాల్ విసిరారు. విలేకరుల సమావేశంలో వైసిపి చెన్నూరు మండలం నాయకులు పుల్లయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు పుష్పగిరి విద్యార్థులు

ప్రజాశక్తి - కడపఅర్బన్


విద్యార్థులను అభినందిస్తున్న వివేకానందరెడ్డి

రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు పుష్పగిరి విద్యార్థులు ఎంపికయ్యారని విద్యాసంస్థల అధినేత, జిల్లా మేధావి సంఘం అధ్యక్షులు ఎం.వివేకానందరెడ్డి తెలిపారు. మంగళవారం విద్యార్థులను అభినం దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌లో విద్యార్థులు జావిద్, ఖాసీమ్ ప్రథమ బహుమతి సాధించారని చెప్పారు. రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో ప్యూరిఫైడ్ నీటిని తయారు చేసే వాటర్ క్యాన్ తయారు చేశారని తెలిపారు. తాము విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడు తున్నామని చెప్పారు. గతంలో ఎంతోమంది సైంటిస్టులు, ఎస్ఎలను దేశానికి అందించామన్నారు. భవిష్యత్తులో కూడా అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరికృష్ణ, షెహనాజ్, సైన్స్ అధ్యాపకులు నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

యువతతోనే దేశాభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - కడప

దేశం అన్ని విధాలా అభివృద్ధి సాధించాలంటే యువతతోనే సాధ్యమవుతుందని యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ వరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా యువకులను కాంగ్రెస్‌వైపు ఆకర్షితులను చేసేకార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఎవరైతే పార్టీకి, ప్రజలకు సేవ చేయాలనుకుంటారో అలాంటి వారిని ఆహ్వానించాలని కోరారు. ఇందులో భాగంగానే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. 18-35 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు సభ్యత్వం తీసుకొని ఎన్నికలలో పాల్గొనవచ్చునన్నారు. ఆన్‌లైన్‌లో కూడా సభ్యత్వ నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ప్రస్తుత ఎన్‌డిఎ ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి జరగకపోగా మైనార్టీ, దళితులపై మతతత్వాదాడులు ఎక్కువయ్యాయన్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు పత్రాలను వారు విడుదల చేశారు. సమావేశంలో డిసిసి అధ్యక్షులు ఎస్.నజీర్ అహ్మద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు షాషావల్లి, కార్యదర్శి నరేంద్రనాథ్, డిసిసి ప్రధాన కార్యదర్శి జె.నాగరాజు, మహిళా జిల్లా అధ్యక్షులు సుజాతారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు రవిశంకర్, కమల్‌ప్రభాన్, ఆయూబ్, ఖయ్యూం, ఓబయ్య పాల్గొన్నారు.

పోలీసుల సేవలు మరువలేనివి


ఎస్ఐని సన్మానిస్తున్న రిజర్వ్ ఇన్‌స్పెక్టర్

ప్రజాశక్తి - కడపఅర్బన్

పోలీస్‌శాఖకు సుదీర్ఘ కాలం పాటు సేవలం దించిన వారిని శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఎస్‌పి బాబూజీ అట్టాడ ఆదేశాల మేరకు ఉద్యోగ విరమణ పొందిన సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేషజీవితం ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి రాజశేఖర్, రిటైర్డ్ అయిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. విరమణ పొందిన వారు ఎస్ఐ సయ్యద్ మియా, ప్రసాదరావు, సుబ్బారెడ్డి ఉన్నారు.

నేటి గ్రీవెన్స్ సెల్ రద్దు

ప్రజాశక్తి - కడప

ఈ నెల 3న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే గ్రీవెన్స్‌సెల్‌ను రద్దు చేసినట్లు జెసి-2 శివారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్‌ను తాత్కాలికంగా రద్దు చేసినట్లు పేర్కొన్నారు. తిరిగి ఈనెల 24న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఉద్యోగస్తులు గమనించాలని జెసి-2 పేర్కొన్నారు.

జన్మభూమిలో నిరసనల వెల్లువ

పలు చోట్ల నిలదీతలు, ధర్నాలు
వేంపల్లెలో రోడ్డుపై రైతుల బైఠాయింపు
సమస్యలపై మహిళలు ఆందోళన



వేములలో ప్రజలు లేక ఖాళీగా ఉన్న జన్మభూమి సమావేశ ప్రాంగణం

ప్రజాశక్తి - కడప సిటీ ప్రతినిధి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమం మంగళవారం జిల్లాలో అధికారులు అట్టహాసంగా ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన అధికారులకు పలు సమస్యలకు సంబంధించిన వినతులను ప్రజలు సమర్పించారు. వీటితోపాటు పలువురు స్థానికుల నుంచి నిరసనలు వెల్లువెత్తాయి. పలుచోట్ల ధర్నాలు, అడ్డగింతలు అధికారులకు ఎదురయ్యాయి. ఈనేపథ్యలో కార్యక్రమంలో మొదటి రోజే వెల్లువెత్తిన నిరసనలు జిల్లాలోని సమస్యలకు అద్దంపట్టాయి. జిల్లాలో కార్యాక్రమాన్ని మంత్రి ఆదినారాయణరెడ్డి తన స్వగ్రామం దేవగుడితో పాటు గొడగనూరులో లాంచనంగా ప్రారంభించారు. జిల్లాలో మొదటి రోజు 50 మండలాలకు సంబంధించి 85 గ్రామ పంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్ సహా ఎనిమిది మున్సిపాల్టీల్లో కలిపి మొత్తం 30 వార్డుల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున మండల అధికారులు పాల్గొన్నారు. మంగళవారం ఉదయాన్నే అధికారులు కార్యక్రమాలకు హాజరయినప్పటికీ కొన్ని చోట్ల ప్రజలు లేక కార్యక్రమం వెలవెల బోయింది.

వెల్లువెత్తిన నిరసనలు

కార్యక్రమాన్ని ప్రారంభించిన మొదటి రోజే జిల్లాలో నిరసనల వెల్లువ మొదలైంది. వేంపల్లె మండలంలోని గిడ్డంగులవారిపల్లెలో గందరగోళ పరిస్థితి నెలకొంది. కార్యక్రమాన్ని నిర్వహించడానికి వచ్చిన అధికారులను స్థానిక ప్రజలు గ్రామంలోకి రానివ్వకుండా అడ్డుకున్నారు. గతంలో తమ గ్రామ సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చినా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని వారు అధికారులతో వాదించారు. మరికొంత మంది రైతులు 2016-17 సంవత్సరానికి శనగ పంటకు సంబంధించిన ప్రధానమంత్రి ఫసల్ బీమా తమకు అందలేదని, ఇప్పటి వరకు పంటలు దెబ్బతిని నష్టపోయామన్నారు. పలుసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా తమకు న్యాయం చేయలేదని ఆవేదనను వ్యక్తం చేశారు. రైతులు రోడ్డుపై ధర్నాకు పూనుకున్నారు. రైతుల ధర్నాకు మద్దతుగా వేంపల్లి ఎంపిపి రవికుమార్‌రెడ్డి రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. మైదుకూరు మండలం, కేశలింగాయపల్లిలోని ఒకటో వార్డులో కార్యక్రమానికి హాజరైన రెవెన్యూ అధికారులను కొంత మంది రైతులు నిలదీశారు. మండల పరిధిలోని చెరువు బ్యాక్ వాటర్ పంట పొలాల్లోకి చేరి ఇబ్బందులు పడుతు న్నామని, సమస్యను పరిష్కరించాలని పలు మార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఏ అధికారీ స్పందించలేదని నిలదీ శారు. అనంతరం సమస్యను అధికారులు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టాసుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిష్కరిం చడానికి రెవెన్యూ, ఇరిగేషన్ అధికా రులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని తెలుపడంతో సమస్య సద్దుమణిగింది.

భర్త చనిపోయి ఒంటరినయిన తనను ఆదుకునేందుకు

పింఛన్ కోసం ప్రదక్షిణలు

పింఛను కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చిందని, అయినా తనకు ఫలితం దక్కలేదని రాయచోటి పట్టణానికి చెందిన మంగమ్మ తన ఆవేదనను టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్‌ఎ రమేష్‌రెడ్డికి విన్నవించి బోరున విలపించింది. గత మూడు నెలల కిందట తన భర్త దురదృష్టవశాత్తూ అకాల మరణానికి గురయ్యాడని తనకు ఆర్థిక సాయం చేయాలని అధికారుల చుట్టూ తిరిగినా ఏ ఒక్కరూ తనకు న్యాయం చేయలేదని ఆవేదనను వెలిబుచ్చుతూ కన్నీటి పర్యంతమైంది. ఈ దృశ్యం పింఛన్ల మంజూరులో నిర్లక్ష్యాన్ని ప్రతిబింబించింది.

వేములలో వెలవెల

వేముల మండలం చాగిలేరు గ్రామ పంచాయతీలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమం వెలవెల బోయింది. ఉదయం ఎంపిడిఒ శివరాంప్రసాద్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, పంచాయతీ ఇంజనీర్ నరసింహులు హాజరై ప్రతిజ్ఞ చేశారు. అధికారులు ఉదయాన్నే వేదిక వద్దకు చేరుకున్నప్పటికీ ప్రజలు మాత్రం ఏ ఒక్కరూ హాజరు కాలేదు. కేవలం రెవెన్యూ, ఇతర అధికారులతో పాటు పది మంది యానిమేటర్లు మినహా ఏ ఒక్కరూ కార్యక్రమానికి హాజరు కాలేదు. గత జన్మభూమిలో సమస్యల పరిష్కారం కోసం పెట్టుకున్న దరఖాస్తులకే దిక్కులేకుండా పోయిందన్న అసహనం స్థానికుల నుంచి వినిపించింది. మరో పక్క కేవలం అధికార పార్టీకి చెందిన వారికే లబ్ధి చేకూరిందన్న ఆవేదనను స్థానికులు రాయపాటి కుల్లాయప్ప, మహేశ్వరరెడ్డి వెలిబుచ్చారు. మొత్తంగా ప్రజల అసహనాలు, నిరసనలు, ధర్నాల నడుమ మొదటి రోజు ముగిసింది.

పథకాలపై ప్రజలకు అవగాహన

సాంస్కృతిక కార్యక్రమాల్లో జెసి-2 శివారెడ్డి



సమావేశంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న జెసి-2 శివారెడ్డి

ప్రజాశక్తి - కడపఅర్బన్

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలందరికి తెలిసేలా రోజూ ఒక ప్రత్యేక అంశాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తామని జెసి-2 శివారెడ్డి అన్నారు. మంగళవారం నేక్‌నామ్‌ఖాన్ కళాక్షేత్రంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో రోజువారిగా ఒక్కోరోజు ఒక్కో అంశంతో ఈ నెల 11 వరకు సాంస్కృతిక కార్యక్రమాలుంటాయని పేర్కొన్నారు. ఇందులో ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సంపూర్ణంగా అవగాహన కల్పిస్తారని చెప్పారు. సంక్రాంతి పండుగలు ఎలా జరుపుకొంటామో అదే విధంగా జన్మభూమి-మా ఊరు నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. కళాకారుల చేత జానపద నృత్యాలు, గీతాలు, కవి సమ్మేళనం ద్వారా పాఠశాల విద్యార్థుల ద్వారా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరుస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను సుస్థిరమైన లక్ష్యం పెట్టుకొని తమ గమ్యం చేరుకోవాలని చెప్పారు. మన రాష్ట్రం దేశంలో ముందడుగు వేసిన మూడు రాష్ట్రాలలో ఒకటిగా 2022 నాటికి సాధించాలని, 2029 నాటికి మూడింటిలో ఒకటి కాకుండా మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉండాలని తెలిపారు. 2050 నాటికి ప్రపంచ దేశాలలో ఉన్నటుంటి దేశాలన్నీ అంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొదటిగా చూసే విధంగా అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నారన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ఒక పండుగ వాతారణంల జరుపుకొని విజయవంతం చేయాలని కోరారు. మొదట జ్యోతి ప్రజ్వలన గావించి ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించారు. సాంస్కృతిక కార్యక్రమంలో కొండపల్లి ఉమాకాంత్, వివిధ పాఠశాలల విద్యార్థులు ఆహుతులను అలరించే విధంగా కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో స్టెప్ సిఇఒ మమత, సమాచార శాఖ ఏడి అబ్దుల్ రఫీక్, విద్యాశాఖ ఎడి జిలానిబాషా, డివిఇఒ చంద్రమౌళి, డిఎస్‌డిఒ ఉమాశంకర్, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు

ప్రజాశక్తి
www.prajasakti.com
కడప
బుధవారం 3 జనవరి 2018

మా కాటు పడితే అంతే..!



నగర వాసులకు దోమల సవాల్

'శుత్రువు తుపాకీలో నుంచి వచ్చే బులెట్లు గురితప్పుతాయేమోగానీ మా కాటు నుంచి ఎవరూ తప్పించుకోలేరు. అలాంటిది మా గురి. నగరంలో మా స్థావరాలు చాలానే ఉన్నాయి. ఎవరినైనా, ఎక్కడైనా, క్షణాల్లో ఇట్టే కుట్టి చంపేస్తాం'. అంటున్నాయి. కడప నగరంలోని దోమలు. ఎందుకంటే నగరంలోని ఏ వీధి చూసినా చెత్తాచెదారాలు, మురుగుకుంటలు దర్శనమిస్తున్నాయి. అందుకే దోమలు అంత నమ్మకంగా ప్రజలకు సవాల్ విసురుతున్నాయి.

- పట్టపగలే విజృంభన
- ఉధృతమవుతున్న రోగాలు
- ఖాళీ జాగాల్లో చెత్తాచెదారం
- అస్తవ్యస్తంగా డ్రైయినేజీ
- అనారోగ్యంలో నగరం
- పట్టని అధికారులు



నగరంలోని ఖాళీ జాగాలో పాచిపట్టిన మురుగు నీరు (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి - కడప అర్బన్

నగర పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేట్ ఖాళీ జాగాలు మురుగు కుంటలుగా తయారయ్యాయి. అంతేకాకుండా దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. విజృంభిస్తున్న దోమలతో రోగాలు ఉధృతమవుతున్నాయి. వీటికి తోడు డ్రెయినేజీ అస్తవ్యస్తంగా మారడంతో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. శత్రువు గురిపెట్టి కాల్చే బులెట్ల నుంచైనా తప్పించుకోవచ్చేమో కానీ దోమకాటు నుంచి తప్పించుకోలేని దుర్భర పరిస్థితి కడప నగర వాసులకు ఏర్పడింది. వాహనంలో వెళ్తున్నా వెంటాడి మరీ కాటేస్తున్నాయి. అంటే ఆస్థాయిలో కడప దోమలు రాటుతేలాయి. వాటినివారణ చర్యలు కొండెక్కాయి. ఫాగింగ్ కనుమరుగైంది. కుంటల్లో డ్రెనేజీల్లో వేస్తూ వచ్చిన ఆయిల్ బాల్స్ ఆలోచన కనిపించకుండా పోయింది. పొద్దు పోయిందంటే దొంగల బెడద కంటే దోమల తాకిడి ప్రజలను భయాందోళనకు గురి చేస్తోంది. చెప్పుకునేందుకు చిన్న సమ్యలా కనిపిస్తున్నా ఆరోగ్య రీత్యా భయంకర పరిస్థితి కొనసాగుతోంది. నగరంలో ఏళ్ల తరబడి ఉన్న ఖాళీ జాగాలు మురుగు కుంటలుగా మారడంతో ప్రాణాంతక రోగాలు పాగాలుగా మారుతున్నాయి. నగర పాలక సంస్థకు చెందిన స్థలాలతో పాటు ప్రయివేట్ వ్యక్తుల స్థలాల్లోనూ ఎటువంటి నిర్మాణాలు చేపట్టక పోవడంతో మురుగు నీరుతో పాటు వర్షపు నీరు తోడై మురుగు సరస్సుల్లా దర్శనమిస్తున్నాయి. నగర నడిబొడ్డున తగ్గు ప్రాంతాల్లో ఉన్న ఖాళీ జాగాల్లో మురుగునీరు పాచిపట్టి ఉంది. మురుగు కాలువల నిర్వహణే అంతంత మాత్రంగానే చేపడుతున్న నగర పాలక సంస్థ శాశ్వత నివారణ చర్యలు తీసుకోవాల్సిన మురుగు కుంటలను పట్టించుకోవడంలో ఘోరంగా విఫలమైంది. నగరంలోని మృత్యుంజయకుంట పేరు తగ్గట్టుగా మురుగు కుంటా ఉంది. ఈ ప్రాంతాన్ని వందల కోట్లుఖర్చు పెట్టి సర్వాంగ సుందరంగా చేస్తున్నామని ఆర్భాటంగా ప్రకటించినా మురుగు కుంటల్లో నీటిని మాత్రం తొలగించక పోవడం గమనార్హం. ప్రకాష్‌నగర్‌లో వర్షం, మురుగు నీటితో నిండిన కుంటలు నివాసాల మధ్య జాలాశయాలుగా కనిపిస్తున్నాయి. వీటికి తోడు ఏపుగా పెరిగిన కంపచెట్లు గగుర్పాటుకు గురు చేస్తున్నాయి. ఓంశాతినగర్‌లోనూ ఇదే తంతు కొనసాగుతోంది. మారుతీనగర్‌లో ఉన్న ఖాళీజాగా వర్షా కాలంలో నీటితో మునిగి ప్రమాదాలకు నెలవుగా మారింది. పెద్దవారి కాలనీగా పేరొందిన ఎన్‌జిఓ కాలనీలో అస్తవ్యస్థ డ్రైనేజీ కారణంగా మురుగు నీరు శివాలయం ఎదురుగా ఉన్న సంధుల్లోని ఖాళీజాగాలో చేరుతోంది. ఖలీల్‌నగర్, గన్‌నగర్‌లో ఏళ్లకు తరబడి మురుగు కుంటలు ప్రజలకు అనారోగ్యాన్ని కలిగించే కేంద్రాలుగా మారాయి.

ఇటీవల కురుస్తున్న వర్షం కారణంగా దోమలు విపరీతంగా వ్యాప్తి చెందాయి. ఇప్పటికే గునా, డెంగ్యూ, మలేరియా వ్యాధులతో ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారు. ఈ దోమలు మరింత విజృంభించకముందే నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.



ప్రధాన రహదారి సమీపంలో చెత్తా చెదారం (ఫైల్‌ఫొటో)

ఒక్క క్లిక్‌తో... జనన, మరణ పత్రాలు





ప్రజాశక్తి-చాపాడు

కుంటుంబంలో బిడ్డ పుట్టినా, ఎవరైనా మరణించినా జనన, మరణ ధ్రువీకరణ పత్రాల కోసం ఇంతవరకూ మున్సిపాల్టీ, పంచాయతీ కార్యాలయ చుట్టూ తిరిగుంటాం. ఇక నుంచి సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగాల్సిన పని లేదు. గతంలో శ్రమతో పాటు కొంత ముట్టజెప్పితే తప్ప పత్రం మన చేతికి రాని పరిస్థితి. ప్రస్తుతం ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత పాత పద్ధతులకు కాలం చెల్లిందని చెప్పవచ్చు. పాస్‌పోర్టు, వీసా, ఉన్నత చదువుల కోసం జనన ధ్రువీకరణ పత్రం తప్పక అవసరమవుతుంది. పత్రాలు వేగంగా పొందేందుకు వేలాది రూపాయలు పలువురికి సమర్పించుకోవాల్సిన వచ్చేది. ఇలాంటి ఇబ్బందులు అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్‌లో కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్(సిఆర్‌పి) ఆనే ఆన్‌లైన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది. దీని ద్వారా మనం ఇంట్లో నుంచే ఆన్‌లైన్‌లో దరఖాస్తూ చేసి కార్యాలయానికి వెళ్లకుండానే జనన, మరణ పత్రాలను పొందవచ్చు. ఆ వివరాలు మీకోసం

ఆన్‌లైన్‌లో నమోదు ఇలా...

మీ కుంటుంబంలో ఏవ్వరైనా జన్మించినా లేదా మరణించిన వారి వివరాలు సిఆర్‌ఎస్‌ఒఆర్‌ఎఫ్‌ఐ.జిఒవి.ఇన్ అనే వెబ్‌సైట్‌లోకి లాగిన్ కావాలి. కనిపించే వెబ్‌సైట్ ముఖచిత్రంలో బర్త్ అండ్ డెత్ రిజిస్ట్రేషన్ కనపడుతుంది. అక్కడ సెర్చ్ వెరిఫై అనే కాలం, దాని కింద రిజిస్ట్రేషన్ బర్త్, డెత్ అనే ఆంగ్ల పదాల్లో మీకు అవసరమైన దానిని క్లిక్ చేయాలి. ఒక వేళ రిజిస్ట్రేషన్ బర్త్ అనే పదాలను క్లిక్ చేయగా, రిజిస్ట్రేషన్ విండో ఓపెన్ అవుతుంది. అక్కడ స్టేట్, జిల్లా, కాలంలో ప్రక్కన సబ్‌జిల్లా వద్ద మండలం, గ్రామం, ఆసుపత్రి పేరు, రిజిస్ట్రేషన్ యూనిట్ కాలాన్ని పూరించాలి. రిజిస్ట్రేషన్ యూనిట్ అంటే ప్రభుత్వ, ప్రయివేట్ ఆసుపత్రులు. ఏ గ్రామంలో ఏయే ఆసుపత్రులు ఉన్నాయో ఆన్‌లైన్‌లో పొందుపరిచి ఉన్నారు. అనంతరం బిడ్డ పేరు, పుట్టిన తేది, లింగం, రిజిస్ట్రేషన్ నంబర్, తండ్రి, తల్లి పేర్లు, ఆసుపత్రిలో రిజిస్ట్రేషన్ చేసిన నెం నమోదు చేయాలి. మరణ ధ్రువీకరణ పత్రం నమోదు విషయంలోనూ ఇలాంటి వివరాలే అందివ్వాల్సి ఉంటుంది. తరువాత మీ మెబైల్‌కి ఒక లింక్ వస్తుంది. దానిని ఓపెన్ చేసి మీ అంకౌంట్‌కి కొత్త పాస్‌వర్డ్ పెట్టుకొని లాగిన్ అవాల్సి ఉంటుంది. తరువాత పుట్టిన వారి లేదా మరణించిన వారి వివరాలు తిరిగి నమోదు చేసి ఆ వెబ్‌సైట్‌లో చెప్పిన విధంగా పత్రం కోసం దరఖాస్తు చేయాలి. ఆన్‌లైన్ చేసిన 15రోజులలో మీ సర్టిఫికెట్ సిద్ధం అవుతుంది. దానిని మీరు ఇదే వెబ్‌సైట్ నుంచి పొందవచ్చు.దీనికి ఎటువంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. కాకపోతే బిడ్డ పుట్టిన తేది, వ్యక్తి మరణించిన తేది నుంచి 21 రోజులలోగా వెబ్‌సైట్‌లో సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేయాలి.

ఉద్యాన రైతుకు ఊరట ఏదీ?

ప్రకృతి వైపరీత్యాలు పగబడుతున్నాయి, కరువు కాటకాలు రానే వస్తున్నాయి, ఇవి చాలవన్నట్లు వేసవిలో పెనుగాలులు భయోత్పాతాన్ని సృష్టిస్తున్నాయి. మరో వైపు వైరస్ వెంటాడుతుండటంతో ఉద్యాన రైతు కుదేలవుతున్నాడు, ఎన్నో అవరోధాల నడుమ జీవనం సాగిస్తున్న అన్నదాతలకు కడగండ్లు తప్పలేదు. ఉద్యాన పంటలకు ఊరట లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇలాంటి ఒడిదుడుకుల నడుమ ఎపి సిం చంద్రబాబునాయుడు బుధవారం పులివెందులకు విచ్చేస్తున్నారు.



చీనీకాయలు (ఫైల్‌ఫోటో)

- పగబడుతున్న ప్రకృతి వైపరీత్యాలు
- ఏటా వేసవిలో తప్పని పెనుగాలు
- వెంటాడుతున్న వైరస్
- అన్నదాతకు తప్పని కడగండ్లు
- నేడు సిఎం చంద్రబాబు రాక

ప్రజాశక్తి-పులివెందుల

ఆహార, వాణిజ్య, కూరగాయల సాగు తర్వాత ఉద్యాన పంటలకు ఈ ప్రాంతం ఎంతో ప్రసిద్ధి. ఈ ప్రాంత నేలలు సాగుకు అనుకూలించడంతో చీనీ, సన్ననిమ్మ, దానిమ్మ, బొప్పాయి, కళింగర, కర్బూజ, అరటి, మామిడి పంటలు పెంపకంలో ఉన్నాయి. అన్నిటి కంటే అరటి ఎక్కువగా వేస్తారు. ఏటా వేసవిలో సంభవించే పెనుగాలుల దాటికి అరటి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆ మేరకు 2010 నుంచి 2014 వరకు వేలాది ఎకరాల్లో అరటి పంట నేలకొరగడంతో సాగు రైతులు లక్షలాది రూపాయల నష్టం చవిచూస్తున్నారు. 2009 నుంచి 2014 వరకు రూ.90 కోట్ల పరిహారం అందాల్సి ఉంది. ఆ మేరకు అప్పట్లో అధికారులు నివేదికలు కూడా పంపారు. కానీ ప్రభుత్వం పైసా కూడా విదిల్చలేదని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వాల అసమర్ధ విధానాల వల్ల పరిహారం అందని ద్రాక్షలా మారింది. చీనీ కాయలకు కూడా ధర ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పతనమవుతుందో తెలియని పరిస్థితి, ఇక మరీ ముఖ్యంగా సీజన్‌పరంగా సాగుచేసే కలింగర, కర్బూజ వంటి పంటలకు వైరస్ వెంటాడటంతో దిగుబడి కోల్పోయి నష్టాలను చవిచూస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సిఎం చంద్రబాబు ఉద్యాన రైతులకు ఊరట కల్పించాల్సి ఉంది. అలాగే ముఖ్యంగా ఉద్యాన పంటలను నిల్వ చేసుకునేందుకు శీతల గోదాములు ఏర్పాటు చేయాల్సింది. అన్నిటి కంటే ఉద్యాన పంటలకు గిట్టుబాటు కల్పించాల్సిన అవసరం ఉంది. ఈ విషయాలన్నిటిని ఈ ప్రాంత నాయకులు సిఎం దృష్టికి తీసుకెళ్లి ఉద్యాన రైతుకు బాసటగా నిలవాలి, ఆ దిశగా అధికార పార్టీ నాయకులు చొరవ చూపుతారని ఉద్యాన రైతులు కోరుతున్నారు.



నేలకొరిగిన అరటితోట (ఫైల్‌ఫోటో)

చంద్రన్న కానుక పంపిణీ

ప్రజాశక్తి - లక్కిరెడ్డిపల్లె

ప్రతి కుటుంబం పండుగలను సంతోషంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరు రకాల వస్తువులను పంపిణీ చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రెండు చౌక దుకాణాలలో చంద్రన్న కానుకలను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలన్నారు. క్రిస్మస్, రంజాన్ తోఫాలుగా అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటరమణ, మాజీ మార్కెట్ చైర్మన్ కాలాడి ప్రభాకర్‌రెడ్డి, రియాజ్‌బాషా, ఖలీం, మహబూబ్‌బాషా, శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రామాపురంలో...

చంద్రన్న సంక్రాంతి కానుకలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ చైర్మన్ ఎం.రమేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం నీలకంఠ్రావుపేటలో చంద్రన్న సంక్రాంతి కానుకను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ మహ్మద్‌ఖాసీం, అబ్దుల్ హమీద్, మైనార్టీ మండల నాయకులు మహబూబ్‌బాషా, మాజీ సర్పంచ్ సిరాజుద్దీన్, బాషావలి, డీలర్ హరి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకను పంపిణీ చేస్తున్న రమేష్‌రెడ్డి

కళాకారులను గుర్తించాలి

ప్రజాశక్తి - గాలివీడు

ప్రభుత్వం కళాకారులను గుర్తించి వారికి కావాల్సిన చేయూత అందివ్వాలని విజయ భారతి నాట్యకళామండలి సంస్థ అధ్యక్షులు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కార్యాలయంలో కళాకారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 60 మంది కళాకారులు కళనే నమ్ముకొని జీవిస్తున్నారని వారిని గుర్తించి ప్రభుత్వం పింఛన్ సదుపాయం కల్పించాలని పేర్కొన్నారు. కళను నమ్ముకొని జీవిస్తున్న కళాకారులకు ఇంటి స్థలాలు, పింఛన్ ఇచ్చి ప్రభుత్వం చేయూతనిచ్చి ఆదుకోవాలని కోరారు. కళామండలి ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రదర్శన అందిస్తున్నామని అన్నారు. తమ సంస్థలో 20 మంది సభ్యులున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగయ్య, తబలిస్టు వెంకటరమణ, భావని పాల్గొన్నారు.

ప్లేట్లు, గ్లాసులు వితరణ

ప్రజాశక్తి - గాలివీడు

మండలంలోని వెలిగల్లు ప్రాథమికోన్నత పాఠశాలకు పవర్‌గ్రిడ్ కంపెనీ ద్వారా మంగళవారం విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, రెండు డస్టుబిన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కవిత మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి పవర్‌గ్రిడ్ కంపెనీ వారు సహకారం అందిస్తున్నారని తెలిపారు. ప్రహరి లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నామని పవర్‌గ్రిడ్ యాజమాన్యం దృష్టికి తెచ్చారు. తమ వంతు సహకారం చేస్తామని ప్రధానోపాధ్యాయురాలికి కంపెనీవారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పవర్‌గ్రిడ్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జన్మభూమి అధికారులను అడ్డుకొన్న గ్రామస్తులు

ప్రజాశక్తి - వేంపల్లి

5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు గిడ్డంగివారిపల్లె గ్రామానికి వెళ్లిన అధికారులను గ్రామస్తులు అడ్డుకున్నారు. సమస్యలు పరిష్కారం కాని జన్మభూమి ఎందుకని అధికారులను నిలదీశారు. మంగళవారం మండల అభివృద్ధి అధికారి వెంకటరమణయ్య ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమణ నిర్వహణకు గ్రామానికి అధికారులు వెళ్లారు. గ్రామ శివార్లలోనే వేంపల్లి మండలాధ్యక్షులు రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు అధికారులను అడ్డుకొన్నారు. గ్రామంలోనికి రానివ్వకుండా 3 గంటల పాటు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. 2016-17 ప్రధానమంత్రి పసల్ బీమా, శనగ పంటకు ఇన్సూరెన్స్ రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలలు గడుస్తున్నా మూడవ విడత రుణమాఫీ రైతుల ఖాతాలలో జమ కాలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ బిల్లులు, పింఛన్లు రాలేదంటూ ఆవేదన వెలిబుచ్చారు. మండలాధ్యక్షులు రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కాని జన్మభూమి ఎందుకని, పరిష్కారం అయిన తర్వాత జన్మభూమి నిర్వహించాలన్నారు. అధికారుల హామీలతో గ్రామస్తులు శాంతించారు. పరిష్కారం కాకపోతే మళ్లీ ధర్నా చేస్తామన్నారు. అనంతరం తూ తూ మంత్రంగా జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ముత్తుకూరు గ్రామంలో తహశీల్దార్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం సజావుగా జరిగింది. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి శేఖర్‌నాయక్, వ్యవసాయశాఖ ఎఇఒ గౌతమి, వెటర్నరీ డాక్టర్ రాధిక, హార్టికల్చర్ అధికారి లక్ష్మయ్య, విద్యుత్ శాఖ ఎఇ శ్రావణ్ కుమార్, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగలక్ష్మి, ఎంఇఒ ప్రభావతమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.



అధికారులను అడ్డుకుంటున్న గ్రామస్తులు

జన్మభూమిపై విద్యార్థుల ర్యాలీ


ప్రజాశక్తి-పులివెందుల

పట్టణంలో సాంఘిక సంక్షేమ వసతి సముదాయం (ఎస్‌సి, ఎస్‌టి, బిసి) విద్యార్థులు జన్మభూమి-మా ఊరు కార్యక్రమంపై మంగళవారం ర్యాలీ నిర్వహించారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు సాంఘిక సంక్షేమశాఖ సహాయాధికారి ఓబులనాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పారిశుధ్యం, వైద్యం, శుభ్రత-పరిశుభ్రత తదితర అంశాలపై విద్యార్థులు నినాదాలు చేశారు. అనంతరం జన్మభూమి ఆవశ్యకతపై హాస్టల్ వార్డెన్లు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అన్ని హాస్టళ్ల వార్డెన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

దాతల సహకారం అవసరం


ప్రజాశక్తి - వేంపల్లి

మండల కేంద్రమైన తాళ్లపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం దాత తిరుపతిరెడ్డి, యుటిఎఫ్ వారు ముద్రించిన టెస్టు పేపర్లు, బుక్‌లెట్లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ యుటిఎఫ్ వారు ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి విషయ నిపుణులైన ఉపాధ్యాయులచే టెస్టు పేపర్ తయారు చేసి దాత తిరుపతిరెడ్డి సహకారంతో విద్యార్థులకు అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు దాతల సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గోపీనాథ్, అక్బర్‌బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు టెస్టు పేపర్లు పంపిణీ చేస్తున్న తిరుపతిరెడ్డి

పులివెందుల పసుపుమయం



రెపరెపలాడుతున్న టిడిపి జెండాలు

ప్రజాశక్తి-పులివెందుల

పులివెందుల పట్టణంలో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విచ్చేస్తున్న నేపథ్యంలో పట్టణం పసుపుమయమైంది, వీధులన్నీ పసుపుపచ్చ జెండాలతో నిండిపోయింది. చంద్రబాబు పర్యటనకు ముందు రోజే నాయకులు కటౌట్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్ల టిడిపి ఎంఎల్‌సి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి, శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి, రాయలసీమ టిడిపి శిక్షణా శిబిరం భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్‌బాషాలతో పాటు మరికొందరి నాయకులు పెద్దపెద్ద కటౌట్లతో ఏర్పాటు చేశారు. ఈ దఫా ముఖ్యమంత్రి బహిరంగ సభకు భారీ జనసమీకరణ చేపట్టారు. కనీవినీ ఎరుగని రీతిలో సిఎం చంద్రబాబు సభ విజయవంతమయ్యేందుకు అధినాయకులు సర్వం ఎదురొడ్డారని తెలుస్తోంది. ఒకవైపు సభ ఏర్పాట్లలో నాయకులు మరోవైపు భద్రత కట్టుదిట్టం చేసే పోలీస్ అధికారులతో పట్టణంలో హడావిడి నెలకొంది.

ఎస్సీ వర్గీకరణకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్యమాదిగ



మాట్లాడుతున్న దండు వీరయ్యమాదిగ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఎస్సీ వర్గీకరణకై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకపోవాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు దండు వీరయ్యమాదిగ డిమాండ్ చేశారు. స్తానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించే బాధ్యత ముఖ్య మంత్రిదే అన్నారు. శీతకాల పార్లమెంట్ సమావేశాలు జనవరి 5న ముగుస్తున్నాయని, అంతకు ముందే అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్ళాలని అన్నారు. 2000 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న ప్పుడు పంజాబ్, హర్యానా తరహాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వర్గీకరణ చేశారనీ, అయితే వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని సుప్రీంకోర్టు 2004లో కొట్టివేసిన తరువాత ముఖ్యమంత్రి ఈ విషయాన్ని పట్టించుకో లేదని తెలిపారు. చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర సందర్భంగా అధికారం లోకి వస్తే ఎస్సీ వర్గీకరణకై కేంద్రాన్ని ఒప్పిస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు. ఈ విషయమై ఇటీవల ప్రతిపక్షనాయకుడు జగన్ ను కలిశామని, బిల్లును పార్లమెంట్‌లో పెడితే మద్దతు ఇస్తానని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. బిజెపి అధికారం లోకి వస్తే వంద రోజుల లోపు బిల్లు పెడతామని 2014లో మాట ఇచ్చారని, అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు అవుతున్నా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. సాంఘిక సంక్షేమ శాఖ కేంద్రమంత్రి విజయ్‌సాంప్లా దేశంలోని నాలుగైదు రాష్ట్రాల అభిప్రాయం తీసుకుంటామని, డిసెంబర్ 20న చెప్పారని, కమిషన్ నివేదిక మేరకు వర్గీకరణ బిల్లును తెలుగురాష్ట్రాలకే పరిమితం చేయాలన్నారు. తమ రాజకీయ స్వార్థానికి ఎమ్మార్పియస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడం తగదన్నారు. ప్రజలు రాజకీయ పార్టీలకు దూరం అవుతున్నారని ఎంఆర్ పిఎస్‌పై కేసులు బనాయిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఎస్సీ వర్గీకరణకై బిల్లు పెట్టకపోతే 2019ఎన్నికల్లో తమ శక్తిని చూపుతామని దండువీరయ్య మాదిగ తెలిపారు. సమా వేశంలో రాష్ట్ర కార్యదర్శి లక్ష్మయ్య మాదిగ, చర్మకారుల డప్పు కళాకారుల రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం మాదిగ, మాదిగ యువసేనజిల్లా అధ్యక్షుడు కొండయ్య, జిల్లా కన్వీ నర్ చంద్రశేఖర్, రామసుబ్బయ్య, శ్రీరాములు, సింహాద్రిపురం మండలాధ్యక్షుడు గంగాధర్‌మాదిగ, పాల్గొన్నారు.



అధికారులను నిలదీస్తున్న సిపిఎం నాయకుడు గురివిరెడ్డి

జన్మభూమి-మా ఊరులో అధికారుల నిలదీత

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

బిమఠం మండలం సోమిరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ప్రజలు సమస్యలపై అధికారులను నిలదీశారు. సిపిఎం మండల కమిటి నాయకులు, మండల కార్యదర్శి గురివిరెడ్డి, సోమిరెడ్డి పల్లె వ్యవసాయ లబ్దిదారులు కలిసి మధ్యాహ్న సమయంలో మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్‌ను సమావేశంలో అడ్డుకున్నారు. 2008లో దళితులకు ఇచ్చిన భూముల్లో కొందరు నాయకులు అక్రమంగా సాగు చేసుకుంటున్నారని తెలిపారు. సమస్యను పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిపి చక్రవర్తి, తహశీల్దార్ దామోదర్‌రెడ్డి, ఎంపిడిఒ జగదీశ్వర్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, సంబంధిత అధికారులు, టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమ్యల పరిష్కారమే లక్ష్యం

కడపఅర్బన్ : రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జాప్ పని చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి విజయ కుమార్ అన్నారు. మంగళవారం జాప్ మీడియా సెంటర్‌లో జాప్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లోని పాత్రికేయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 25 సంవత్సరాలుగా జాప్ శక్తివంచనలేకుండా పాత్రికేయుల పక్షాన నిలబడి పని చేస్తుందని పేర్కొన్నారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు లేక జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అక్రిడిటేషన్ విధి విధానాల్లో ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బుధ వారం నుంచి జిల్లాలోని నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. సమా వేశంలో జార్జి, వెంకటసుబ్బారెడ్డి బాలచంద్రుడు పాల్గొన్నారు.

ప్రశ్నించేస్థాయికి ఎదగాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

గ్రామస్తులు అధికారులను ప్రశ్నించే స్థాయికి ఎదగాలని మార్కెటింగ్ శాఖా మంత్రి ఆదినారాయణరెడ్డి అన్నారు. ఓట్లు వేసినంత మాత్రాన బానిసల్లా బతకాలని లేదన్నారు. మంగళవారం మండల పరిధిలోని మంత్రి సొంత గ్రామం అయిన దేవగుడిలో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని మాటాడారు. సమస్యలు పరిష్కారం కానపుడు ప్రజలు అధికారులను ప్రశ్నించగలగాలని తెలిపారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని అన్నారు. దేవగుడి తమ సొంత గ్రామం కాబట్టి అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకోవాలన్నారు. దేవగుడి స్కూల్‌కు ఫర్నీచర్, కాంపౌండ్ కోసం నిధులు వచ్చాయనీ, వెంటనే ఆ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 80శాతం ట్రిపుల్ ఐటి సీట్లు సాధించవచ్చన్నారు. వృద్దులకు పింఛన్లు పంపిణీ చేశారు. పశువులకు ఇచ్చే మందులు, దాణాలను పరిశీలించారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి మాట్లాడుతూ అన్ని రంగాల వారిని అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యం అన్నారు. అన్ని రకాల వసతులు తమ హాస్టళ్లల్లో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నాగరాజు, ఎంఇఒ చిన్నయ్య, డిప్యూటి తహశీల్దార్ ప్రతాప్ రెడ్డి, మండల వ్యవసాయాదికారి శివశంకర్‌రెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు, రేపు లూయి బ్రెయిల్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - కడపఅర్బన్

లూయి బ్రెయిల్ జన్మదినోత్సవ వేడుకలు బుధ, గురువారాల్లో నిర్వహిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఎడి వాణి ఒక ప్రకటనలో తెలిపారు. 3న ప్రభుత్వ అంధుల పాఠశాల, శంకరాపురంలో లూయిస్ విగ్రహానికి నివాళులర్పిస్తామని పేర్కొన్నారు. ఆటల పోటీలు ప్రారంభిస్తామని తెలిపారు. 4న ఉదయం పదిగంటలకు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సభాభవనము, డి-బ్లాక్, కొత్త కలెక్టరేట్‌లో సమావేశం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలలో, పాఠశాలల, బ్యాంక్‌లో పనిచేయు అంధ ప్రభుత్వ ఉద్యోగులు, జిల్లాలోని అంధులు అందరూ హాజరు కావాలని తెలిపారు. కార్యక్రమాల్లో పాల్గొనే ఉద్యోగులకు ఆన్ డ్యూటీగా పరిగణిస్తూ కలెక్టర్ ఆదేశాలు మంజూరు చేశారని పేర్కొన్నారు.

గ్రామసభలో అధికారులపై 'పుట్టా' ఆగ్రహం

సభలో తమను పట్టించుకోలేదని ఎంపిటిసి జ్ఞానమ్మ ఆవేదన



సభలో మాట్లాడుతున్న సుధాకర్‌యాదవ్



అధికారులను నిలదీస్తున్న ఎంపిటిసి జ్ఞానమ్మ

ప్రజాశక్తి - చాపాడు


మండల పరిధిలోని అల్లాడుపల్లెలో మంగళవారం జరిగిన జన్మభూమి-మావూరు గ్రామసభకు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్జీ పుట్టా సుధాకర్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు, ట్రాన్స్‌కో ఎఇ వరప్రసాద్‌రెడ్డి, వెలుగు ఎంపిఎం శ్రీహరిపై ఆయన మండిపడ్డారు. వ్యవసాయశాఖ అధ్వర్యంలో పంపిణీ జరుగుతున్న సబ్సిడీ విత్తనాలు, మందులు అర్హులైన వారికి అందలేదని ప్రజలు సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనితో సబ్సిడి పొందిన వారి వివరాలను చదవాలని సూచించగా కేవలం ఇద్దరు రైతుల పేర్లు మాత్రమే వినపడటంతో సంక్షేమ పథకాలు రైతులకు అందకుండా అడ్డుకుంటున్నారా అని పుట్టా ప్రశ్నించారు. ఇక మీదట విమర్శలు వస్తే ఊరుకునేది లేదని మందలించారు. ఎస్సీ కాలనీలో విద్యుత్ తీగలు చాలా తక్కువ ఎత్తులో ఉన్నాయని ప్రజలు సభ దృష్టికి తీసుకువచ్చారు. అయితే తమకు ఫిర్యాదు అందలేదని ట్రాన్స్‌కో ఎఇ వరప్రసాద్‌రెడ్డి సమాధానం ఇవ్వడంతో ఎఇగా ఉండి సమస్య తెలియదని చెప్పటం బాగా లేదన్నారు. వెలుగు రుణాలు, డ్వాక్రా రుణమాఫీలో పలు ఫిర్యాదులు రావడంతో వెలుగు ఎపిఎం శ్రీహరిపై పుట్టా మండిపడ్డారు. ప్రభుత్వం రైతుల కోసం అనేక సబ్సిడీలు అందిస్తుందని, చంద్రన్న బీమా అర్హులకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. అనంతరం రైతు రథం పథకం కింద రాఘువరెడ్డి అనే రైతుకు మంజూరైన ట్రాక్టర్‌ను ఆయన ప్రారంభించారు.

తహశీల్దార్ పుల్లారెడ్డి అధ్వర్యంలో విశ్వనాథపురం గ్రామంలో సభను నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిడిఒ రామదాసు, వైద్యాధికారి శ్రీనివాసులు, అధికారులు, టిడిపి మండలకన్వీనర్ వై.వి. సుబ్బా రెడ్డి, గోసుల క్రిష్ణారెడ్డి, వెలుగు ఎపి పద్మావతి, పశువైద్యాధికారి గీతాప్రియ, ఆర్ఐ సుదర్శన్, సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, విఆర్‌ఒలు కొండలరావ్, సరళ, పాల్గొన్నారు.

సభలో పట్టించుకోలేదని ఎంపిటిసి ఆవేదన : జన్మ భూమి-మాఊరు కార్యక్రమానికి గ్రామ ఎంపిటిసిగా తనను అధికారులు సమావేశానికి ఆహ్వానిస్తే హాజరయ్యాననీ, సభలో తమను అధికారులు అవమాన పరిచారని లక్ష్మీపేట ఎంపిటిసి గొడుగు జ్ఞానమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులైన తమకు సభలో మాట్లాడే అవకాశం కూడా కల్పించలేదని తెలి పారు. జన్మ భూమి సభలకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నప్పటికీ సభలో ప్రజాప్రతినిధులను, ప్రజలను కింద కూర్చోబెట్టారన్నారు. సభ పూర్తిగా టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్జీ పుట్టా సుధాకర్ యాదవ్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలా ఉందని అన్నారు. కేవలం తాము ఎస్సీ కులానికి చెందిన వారం కావడంతో ఇలా తక్కువగా చూస్తున్నారని వాపోయారు. దీనిపై మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపిటిసి సమా వేశానికి వచ్చారని గమనించకపోవడంతో పొరపాటు జరిగి ఉండవచ్చునని, ఇతర కారణాలు మాత్రం కాదని వివరణ ఇచ్చారు.

ముద్దనూరులో...ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మనోహర్‌రాజు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాదన్నగారిపల్లె, బొందలకుంట గ్రామసర్పంచ్‌లు మన్యం లక్ష్మిదేవమ్మ, గాలం సుబ్బయ్య, ఆధ్వర్యంలో ఎంపిపి కళావతి గ్రామసభను నిర్వహించారు. ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించారు. ఎంపిడిఒ మనోహర్‌రాజు మాట్లాడుతూ జన్మ భూమి మాఊరు గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తహశీల్దార్ రమ మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలుంటే అర్జీలు పెట్టుకుంటే సత్వరం పరిష్కరించేందుకు వీలుంటుందన్నారు. విద్యార్థులకు 32మందికి స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఇన్నయరెడ్డి, డాక్టర్ సుజన, ఇపిఓ సులోచన, పశువైద్య అధికారి , విద్యుత్ ఎఇ ఓబుళరెడ్డి, మండల అధికారి పాల్గొన్నారు.

మైదుకూరులో.... మండలంలోని కేశలింగాయపల్లె, వనిపెంట గ్రామాలలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ 1వార్డు కేశలింగాయపల్లెలో పాల్గొన్నారు. మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద జాబ్‌కార్డు, యన్‌టిఆర్ భరోసాక్రింద పింఛన్‌లు పంపిణీ చేశారు. గృహనిర్మాణ పథకంలో 2019 నాటికి మంజూరైన ఇండ్లను పూర్తి చేస్తామని ఆ సంస్థ అధికారులు తెలిపారు. మైదుకూరు తహశీల్దార్ నాగేశ్వరరావు రికార్డులలో సక్రమంగా లేని భూములను పరిశీలించి రికార్డుల్లో ఎక్కిస్తామనీ, అర్హులైన వారికి ఫించన్‌లు, రేషన్‌కార్డు లేనివారికి కార్డులు మంజూరు చేస్తామని థర్డ్ జండర్స్‌కు రేషన్‌కార్డులు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖ, గృహనిర్మాణ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ అధికారులు, టిడిపి పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, మున్సిపల్ ఛైర్మన్ రంగసింహ, మార్కెట్ యార్డు ఛైర్మన్ బిపి సుధాకర్‌రెడ్డి, బాలయ్య, రవీంధ్ర, ఎమ్ఆర్ఎఫ్ సుబ్బయ్య పాల్గొన్నారు.



బ్రహ్మంసాగర్‌ను పరిశీలిస్తున్న వైసిపి నాయకులు

నీటి విడుదలలో ప్రభుత్వ నిర్లక్ష్యం

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

టిజిపి అంతర్ భాగమైన బ్రహ్మంసాగర్ నీటి విడుదలలో ప్రభుత్వ నిర్లక్ష్యం కనపడుతోందని జిల్లా వైసిపి రైతు సంఘం అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బి.మఠంలో బ్రహ్మంసాగర్‌ను పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో టిజిపి ప్రధాన కాలువలో 0-18 వరకు నీరు సరిగ్గా రావడం లేదన్నారు. 5వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసే కాలువలకు మరమ్మత్తులు చేయకపోవడంతో కేవలం 2వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యం కలిగి ఉన్నా యన్నారు. కాలువ మరమ్మత్తులు పూర్తి అయి ఉంటే 7 టిఎంసిల నీరు ఉండేదని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ ఆర్‌సిపి నాయకులు చెన్నూరు జడ్‌పిటిసి చీర్లసురేష్‌యాదవ్, వల్లూరు ఎంపిపి శివ కుమార్‌రెడ్డి, రాజుపాళెం జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, పాల్గొన్నారు.



అంబులెన్సుల ఫోన్ నంబర్లు

ప్రయివేటు అంబులెన్స్ డ్రైవర్లు (కడప జిల్లా కేంద్రంలో ఉండే)

తరుణ్ అంబులెన్స్	98493 88943
డా॥ విద్యాసాగర్ హాస్పిటల్ అంబులెన్స్	96181 77681
విష్ణు అంబులెన్స్	99129 09035

కడప నగరంలోని హాస్పిటల్స్

తిరుమల హాస్పిటల్, 7 రోడ్లు	08562 - 222140
భారతి హాస్పిటల్, ఎర్రముక్కపల్లి	08562 - 257089
శ్రీ హాస్పిటల్, ద్వారకానగర్	08562 - 257499
ఉషారాణి హాస్పిటల్, ద్వారకానగర్	08562 - 245098
అరవింద్ కంటి ఆస్పత్రి, ఆర్.కె.నగర్	08562 - 246890
కొమ్మా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి	91000 13357
శ్రీమోహన్ హాస్పిటల్, ఆర్‌టిసి బస్టాండ్	08562 - 246171
సూర్య హాస్పిటల్, మారుతీనగర్	08562 - 251999
తులశమ్మ హాస్పిటల్, నాగరాజుపేట	08562 - 241550
అశ్వని చిన్నపిల్లల హాస్పిటల్, ద్వారకానగర్	98850 16122

నగరపాలక సంస్థ, నగర పంచాయతీ కమిషనర్లు

కడప	శివారెడ్డి (జెసి-2)	98499 05862
ప్రొద్దుటూరు	శేషన్న	98499 05863
ఎర్రగుంట్ల	విజయసింహారెడ్డి	90001 03129
పులివెందుల	మధుసూధన్‌రెడ్డి	98665 56180
మైదుకూరు	కృష్ణారెడ్డి	80085 59302
బద్వేలు	శివరామిరెడ్డి	99595 55838
జమ్మలమడుగు	లక్ష్మీరాజ్యం	98499 01670
రాయచోటి	ప్రసాదరాజు	99492 45670
రాజాంపేట	ఎం.వి. రమణారెడ్డి	99890 51971

కూరగాయల ధరలు

రకాలు	కిలో(రూ)
మటిక	20
టమోటా	08
బీన్స్	28
దొండకాయలు	26
క్యారెట్	66
కాలీఫ్లవర్ (ఒకటి)	32
కాకరకాయలు	20
పచ్చిమిర్చి	20
వంకాయలు	14
బెండకాయలు	20
బంగాళదుంపలు	18
చిక్కుడు	20
బీట్రూట్	30
అల్లం (పాతది)	48
అల్లం (కొత్తది)	48
ముల్లంగి	16
బీరకాయలు	20
అలసంద	24
మునగకాయలు (నాలుగు)	10
నిమ్మకాయలు (డజను)	10
కరివేపాకు (కట్ట)	01
కొత్తిమీర (కట్ట)	05
పొదీనా (కట్ట)	06

చికెన్ ధర



చికెన్ స్కిన్‌లెస్ కిలో రూ. 180

చికెన్ విత్ స్కిన్ కిలో : 160



కోడిగుడ్లు డజను

రూ. 43/-

సినిమాలు

రవి : హలో, **సుధ :** అక్సిజన్, **ప్రతాప్ :** 2 కంట్రీస్, **రమేష్ :** ఎంసిఎ, **మురళి :** ఒక్కక్షణం, **అమీర్ :** టైగర్ జిందా హై, **తాహర్ :** సప్తగిరి ఎల్‌ఎల్‌బి, **రాజా(రహత్) :** ప్రోజెక్టు, **ఎస్‌ఆర్ (సాయిబాబా):** ఎంసిఎ, **అప్సర :** రాజుగారిగది-2

విద్యుత్ శాఖ ఫోన్ నెంబర్లు

ఫ్యూజ్ ఆఫ్ కాల్ (నార్త్)	242355
ఫ్యూజ్ ఆఫ్ కాల్ (సౌత్)	241756
ఫ్యూజ్‌ఆఫ్ కాల్ (వెస్ట్)	241418
ఫ్యూజ్ ఆఫ్ కాల్ (ఈస్ట్)	277455
ఏఇ (విద్యుత్ భవన్)	257344
ఏఇ ఆపరేషన్స్	244873

అత్యవసర సర్వీసులు

ఎమర్జెన్సీ (ఆల్‌సర్వీసెస్)	108
ఎలక్ట్రిసిటీ	1912
వాటర్ వర్క్స్	241898, 243104
ఎపిఎస్‌ఆర్‌టిసి ఎంక్వైరి	244160, 7382925080
ఏపిఎస్‌ఆర్‌టిసి రిజర్వేషన్	243402
రైల్వే ఎంక్వైరీ	242131, 131
ఆల్‌ఇండియా రేడియో	244196
హెడ్‌పోస్టాఫీసు	241600

జిల్లాలో గ్యాస్ ఏజెన్సీల ఫోన్ నెంబర్లు

ఇండేన్ గ్యాస్ ఏజెన్సీల ఫోన్ నెంబర్లు

ఖాజా గ్యాస్ ఏజెన్సీస్, కడప	08562 - 253071
ఆటమ్ గ్యాస్ ఏజెన్సీస్, కడప	08562 - 274262
గణేష్ గ్యాస్ ఏజెన్సీస్, కడప	08562 - 277501
బాలాజీ గ్యాస్ ఏజెన్సీస్, ప్రొద్దుటూరు	08564 - 253071
ఈశ్వర్ గ్యాస్ ఏజెన్సీస్, ప్రొద్దుటూరు	08564 - 245112
శ్రీ వినాయక గ్యాజ్ ఏజెన్సీస్, రాయచోటి	08561 - 255061
రిషికా గ్యాస్ ఏజెన్సీస్, రైల్వేకోడూరు	08566 - 243419
అమ్మవారి గ్యాస్ ఏజెన్సీస్, ప్రొద్దుటూరు	08564 - 251560
బాషా గ్యాస్ ఏజెన్సీస్, పోరుమామిళ్ల	08569 - 285530

హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీల ఫోన్ నెంబర్లు

ప్రసాద్‌గ్యాస్ ఏజెన్సీ, కడప	08562 - 254721
గరిశా గ్యాస్‌ఏజెన్సీ, కడప	08562 - 241049
శ్రీ సాయి గ్యాస్ ఏజెన్సీ, రాజంపేట	08565 - 249600
అనిల్‌గ్యాస్ ఏజెన్సీ, ప్రొద్దుటూరు	08564 - 253006
సిద్ధి వినాయక గ్యాజ్ ఏజెన్సీ, బద్వేల్	08569 - 282233
మురుగన్ గ్యాజ్‌సర్వీస్, పుల్లంపేట	08565 - 247722
సిఓఆర్ గ్యాస్ ఏజెన్సీ, గాలివీడు	08567 - 233822
శ్రీసాయిరజిత గ్యాస్ ఏజెన్సీస్, వేంపల్లి	08555 - 280055

భారత్ గ్యాస్ ఏజెన్సీల ఫోన్ నెంబర్లు

శివశంకర్ గ్యాస్ ఏజెన్సీ, నందలూరు	08565 - 243777
చెన్నకేశవ గ్యాస్ ఏజెన్సీ, ఓబులవారిపల్లి	08566 - 201032
విజయలక్ష్మి గ్యాస్ ఏజెన్సీ, కమలాపురం	08563 - 274969
సుజాత గ్యాస్ ఏజెన్సీ, చెన్నూరు	08562 - 235982

రైళ్ల రాకపోకల వివరాలు

కడప రైల్వేస్టేషన్ మీదుగా ప్రతిరోజు 19 రైళ్లు వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇవి కాక మరో 10రైళ్లు వారానికి ఒకటి, రెండు లేక మూడుసార్లు ఈ రైల్వేస్టేషన్ గుండా వెళ్తుంటాయి. మొత్తంగా 29రైళ్లు వేలాది మంది ప్రయాణీకులను వారి గమ్యస్థానాలకు చేరుస్తున్నాయి. కడప రైల్వేస్టేషన్ కాలనిర్ణయ పట్టిక ఇదే.

వ. సం	రైలు నెం.	ఏరోజు	నుంచి	వరకు	వచ్చే సమయం	వెళ్లే సమయం
1.	16352	సోమ, శుక్ర	నాగర్‌కోయిల్	ముంబై	00.34	00.35
2.	17652	ప్రతిరోజు	కాచిగూడ	చెన్నయ్,ఎగ్మోర్	00.49	00.50
3.	17420	ప్రతిరోజు	హైదరాబాద్	తిరుపతి	2.44	2.45
4.	16734	గురువారం	ఓఖా	రామేశ్వరం	3.23	3.25
5.	17416	ప్రతిరోజు	కొల్హాపూర్	తిరుపతి	4.20	4.25
6.	11028	ప్రతిరోజు	చెన్నయ్	ముంబై	4.34	4.35
7.	12797	ప్రతిరోజు	కాచిగూడ	చిత్తూరు	4.38	4.40
8.	16382	ప్రతిరోజు	కన్యాకుమారి	ముంబై	6.28	6.30
9.	16351	బుధధాది	ముంబాయి	నాగర్‌కోయిల్	7.18	7.20
10.	12707	సోమ/బుధ/శుక్ర	తిరుపతి	నిజాముద్దీన	7.58	8.00
11.	57274	ప్రతిరోజు	తిరుపతి	హుబ్లీ ప్యాసింజర్	9.13	9.15
12.	11044	ఆది	మధురై	లోకమాన్యతిలక	9.30	9.40
13.	11041	ప్రతిరోజు	ముంబై	చెన్నయ్	10.03	10.05
14	12164	ప్రతిరోజు	చెన్నయ్, ఎగ్మోర్	దాదార్	11.29	11.30
15.	16381	ప్రతిరోజు	ముంబై	కన్యాకుమారి	11.33	11.35
16.	16733	శని	రామేశ్వరం	ఓఖా	13.53	13.55
17	12163	ప్రతిరోజు	దాదార్	చెన్నయ్, ఎగ్మోర్	14.08	14.10
18	07606	మంగళ	కాచిగూడ	మంగళూరు	14.41	14.42
19	56012	ప్రతిరోజు	కడప	అరక్కోణం	13.45	14.35
20	07675	గురు	మంగళూరు	కాచిగూడ	15.22	15.23
21	11042	ప్రతిరోజు	చెన్నయ్	ముంబై	17.04	17.05
22.	57273	ప్రతిరోజు	హుబ్లీ	తిరుపతి(ప్యాసింజరు)	17.04	17.05
23.	12708	సో/గు/శని	నిజామొద్దీన్	తిరుపతి	18.33	18.35
24.	17430	ప్రతిరోజు	తిరుపతి	హైదరాబాదు	19.00	19.05
25.	11043	శుక్ర	లోకమాన్యతిలక్	మధురై	19.33	19.35
26	12798	ప్రతిరోజు	చిత్తూరు	కాచిగూడ (వెంకటాద్రి)	21.08	21.10
27	11027	ప్రతిరోజు	ముంబై	చెన్నయ్(మెయిల్)	21.33	21.35
28.	17651	ప్రతిరోజు	చెన్నయ్, ఎగ్మోర్	కాచిగూడ	22.14	22.15
29.	17415	ప్రతిరోజు	తిరుపతి	కోల్హాపూర్(హరిప్రియ)	23.38	23.40

కడప రైల్వేస్టేషన్ విచారణ కేంద్రం నెం. 08562-242131

కడప జిల్లాలోని వివిధ రైల్వేస్టేషన్‌ల ఫోన్ నెంబర్లు

రైల్వేస్టేషన్ పేరు	ఫోన్ నెంబర్
కడప 08562	- 242131
కమలాపురం 08563	- 274223
ఎర్రగుంట్ల 08563	- 275132 273127
ముద్దనూరు08560	- 278253
కొండాపురం 08560	- 274234
రాజంపేట 08655	- 240203
రైల్వేకోడూరు 08566	- 244023
నందలూరు 08565	- 243023
ఒంటిమిట్ట 08589	- 274181
పుల్లంపేట 08566	- 257112

బంగారం వెండి



ప్రొద్దుటూరు

	2న- ముగింపు	క్రితం
బంగారం *(24 క్యా)*	*30,400*	*30,400*
ఆర్నమెంట్	*28,000*	*28,000*
వెండి *(కిలో)*	*40,100*	*40,200*

నగరంలోని పోలీస్ స్టేషన్ల ఫోన్ నెంబర్లు

పోలీస్ కంట్రోల్ రూము	100	గ్రామీణ	9440796907
డీఎస్పీ	9440796904	టుటౌన్	9440796990
వన్‌టౌన్	9440796905	సీసీఎస్	9440796917
చిన్నచౌకు	9440796911	రిమ్స్	9440901823

కడప నుంచి ప్రధాన నగరాలకు వెళ్లే బస్సుల వేళలు

జిల్లా కేంద్రమైన కడప నుంచి రోజూ హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, చెన్నయ్, శ్రీశైలం, నెల్లూరు, అనంతపురం, కర్నూలు ప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయపాలన వివరాలు ఇలా...

బస్సు	సమయం
హైదరాబాదు	
డీలక్స్	06.15
సూపర్ లగ్జరీ	08.30
సూపర్ లగ్జరీ	09.30
సూపర్ లగ్జరీ	10.30
సూపర్ లగ్జరీ	11.30
ఎక్స్‌ప్రెస్	14.30
సూపర్ లగ్జరీ	20.00
సూపర్ లగ్జరీ(బిహెచ్ఇఎల్)	20.30
సూపర్ లగ్జరీ (కెపిహెచ్‌బి)	21.00
సూపర్ లగ్జరీ (జెడిఎంటి)	21.30
సూపర్ లగ్జరీ (ఇసీఐఎల్)	22.00
ఇంద్ర	22.30
సూపర్‌లగ్జరీ	22.45
బెంగుళూరు	
సూపర్ లగ్జరీ	00.30
ఎక్స్‌ప్రెస్	04.30
ఎక్స్‌ప్రెస్	07.00
సూపర్ లగ్జరీ	07.40
సూపర్ లగ్జరీ	08.30
ఇంద్ర	10.30
సూపర్ లగ్జరీ	11.30
డీలక్స్	14.30
సూపర్ లగ్జరీ	20.15
సూపర్ లగ్జరీ	22.00
సూపర్ లగ్జరీ	22.15
సూపర్ లగ్జరీ	22.30
సూపర్ లగ్జరీ	22.45
సూపర్ లగ్జరీ	23.00
ఇంద్ర	23.30
విజయవాడ	
సూపర్ లగ్జరీ	08.00
సూపర్ లగ్జరీ	09.00
సూపర్ లగ్జరీ	10.30
సూపర్ లగ్జరీ	18.30
సూపర్ లగ్జరీ	20.00
ఇంద్ర	21.00
సూపర్ లగ్జరీ	21.30
సూపర్ లగ్జరీ	22.00
ఇంద్ర	22.15
చెన్నయ్	
సూపర్ లగ్జరీ	08.40
సూపర్ లగ్జరీ	11.30
సూపర్ లగ్జరీ	21.30
సూపర్ లగ్జరీ	22.30
సూపర్ లగ్జరీ	23.30

♦ **కడప నుంచి శ్రీశైలంకు ఎక్స్‌ప్రెస్ ఉదయం 5.30, మధ్యాహ్నం 13.30 గంటలకు**

♦ **కడప నుంచి నెల్లూరు :** ఉదయం 4,00, 5.00, 6.00, 6.30, 7.00, 8.00, 8.30, 9.15, 10.00, 10.30, 11.00, 11.30, మధ్యాహ్నం 12.30, 1.30, 2.00, 2.30, 3.00, 3.30, 4.00, 4.30, 5.00, సాయంత్రం 6.00, 6.30గంటలకు

♦ **అనంతపురం :** ఉదయం 4.30, 5.00, 5.00, 6.30, 7.00, 8.00, 8.40, 9.00, 9.45, 10.25, 10.45, 11.15, 11.30, మధ్యాహ్నం 12.00, 12.20, 1.00, 1.30, 2.00, 2.15, 2.20, 3.15, 3.30, 4.30, సాయంత్రం 5.00, 5.15, 6.30, 7.30

♦ **కడప నుంచి కర్నూలు :** అర్ధరాత్రి 12.30, 12.45, 1.00, 1.30, 1.45, 2.00, 2.15, 2.45, 3.00, 3.20, 3.30, 3.45, ఉదయం 4.00, 4.30, 5.30, 6.00, 7.30, 8.00, 8.45, 9.00, 9.45, 10.00, 10.30, 10.45, 11.15, 11.30, 11.45, మధ్యాహ్నం 12.00, 12.30, 1.00, 1.20, 1.45, 2.00, 2.30, 3.30, 4.00, 4.30, 5.00, 5.30, రాత్రి 11.15. 11.35

విచారణ కేంద్రం ఫోన్ నెంబరు 08562-244160

మంత్రి ఆదితో కలిసి పని చేస్తా : పిఆర్

ప్రజాశక్తి- జమ్మలమడుగు

ప్రజల కోసం మంత్రి ఆదినారాయణ రెడ్డితో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎంఎల్‌సి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గొరిగెనూరు గ్రామంలో జరిగిన జన్మభూమిలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మైలవరం, గండికోట జలాశయంలో సమృద్ధిగా నీరు ఉందని సాగు, తాగు నీటికి ఇబ్బంది లేదని చెప్పారు. రేషన్‌కార్డులు, పింఛన్లు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం ఇంత అభివృద్ధి చేస్తున్నప్పటికీ ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎటువంటి అభివృద్ధి చేయడం లేదని చెప్పడం సరైంది కాదన్నారు. అభివృద్ధిలో భాగంగానే ముఖ్యమంత్రి అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ అధికారులను, నాయకులను పరిగెత్తిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి జయసింహారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మెన్ జంబాపురం రమణారెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి బొల్లవరం రామ్మోహన్‌రెడ్డి, తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామసుబ్బారెడ్డి

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు టౌన్

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఒకటవ వార్డులోని బొల్లవరంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర పౌరసరఫరాల చైర్మన్ మల్లెల లింగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, కమిషనర్ బండిశేషన్న, వార్డు కౌన్సిలర్, ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వరద, లింగారెడ్డి మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని అదేబాటలో కింది స్థాయి నాయకులు, అధికారులు పాటు పడాలని తెలిపారు. ఈ సందర్భంగా బొల్లవరంలోని పలు వురు పేదలు, వార్డులో చెత్తాచెదారం, రుణమాఫీపై ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించారు. చెత్తాచెదారంపైన మున్సిపల్ కమిషనర్‌ను చర్యలు తీసుకోవాలని వరద ఆదేశించారు. రుణమాఫీ జర గని రైతుల దరఖాస్తులను వెంటనే పంపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం పట్టణ నిర్మూలన ఆధ్వర్యంలో కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. చంద్రన్న కానుకను లబ్దిదారులకు అందజేశారు. గ్రామ సభలో వచ్చిన ఫిర్యాదులను గాలికి వదిలేయకుండా వార్డు వారీగా సమస్యలను రాసుకొని సత్వరమే చర్యలు చేపట్టాలని కమిషనర్ శేషన్నను ఆదేశించారు. కార్యక్రమంలో డి.టి చంద్రశేఖర్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రఘురామిరెడ్డి

ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి

సిపిఎం మండల కార్యదర్శిగా గురివిరెడ్డి ఎన్నిక



సమావేశంలో మాట్లాడుతున్న కార్యదర్శి గురివిరెడ్డి

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

సిపిఎం బిమఠం మండల 3వ మహాసభలు రెండు రోజుల పాటు జయప్రదంగా జరిగాయి. 13మందితో మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. రాబోవు మూడు సంవత్సరాల కాలంలో 10 ఉద్యమ తీర్మానాలు, పది తక్షణ కర్తవ్యాలు, నిర్ణయించారు. జిల్లా మహాసభకు 18మంది ప్రతినిధుల ఎంపిక ఏకగ్రీవంగా జరిగాయని, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బి. నారాయణ, జిల్లా కమిటీ సభ్యులు శివకుమార్ ప్రకటించారు. స్థానికంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ మండల కార్యదర్శిగా గురివిరెడ్డిని 2వసారి మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్ను కుందని తెలిపారు. మండల కమిటీ సభ్యులుగా శ్రీరాములు, గురయ్య, చెన్నకేశవ, మేరి, ప్రసాద్, గురయ్య, దస్తగిరి, సునీల్, సుబ్బమ్మ, ఆదిలక్షుమ్మ, హరి, నారాయణ, ఎన్నికైయ్యారని వారు తెలిపారు. ఉద్యమ తీర్మానాలుగా జిల్లాలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు, మండల సమగ్రఅభివృద్ధి, భూముల పంపిణీ, అర్హులకు ఇళ్ళ స్థలాలు, అభివృద్ధికి ఆటంకంగా ఉన్న జన్మభూమి కమిటి రద్దు, ఉపాధి హామి, కూలీదినాలు పెంచి రూ.300 కూలీ ఇవ్వాలి. పుణ్యక్షేత్రం అభివృద్ధి, రైతుల పంటలకు గిట్టుబాటు ధర, బ్రహ్మాసాగర్‌లో పది టిఎంసిల కనీస నీటిమట్టం, మోడల్‌స్కూల్ పనులు ప్రారంభించాలి అని తీర్మాణం చేసినట్లు వారు తెలిపారు. ఈనెల 6,7 తేదిలలో కడపలో జరిగే జిల్లా మహాసభలకు 18మంది ప్రతినిధులను మహాసభ ఎన్నుకుందని వారు తెలిపారు.

ప్రస్తుతం నడుస్తోంది దళిత వ్యతిరేక ప్రభుత్వం

మైదుకూరు ఎంఎల్ఎ రఘురామిరెడ్డి

ప్రజాశక్తి - చాపాడు

ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్నది దళిత వ్యతిరేక ప్రభుత్వం అనీ, రాబోయో ఎన్నికలలో వారికి దళితులు తగిన బుద్ధి చెబుతారని ఎంఎల్‌ఏ ఎస్.రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సోమాపురం పంచాయతీలో రచ్చబండ-పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సోమాపురం ఎస్సీ కాలనీలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఎస్సీలకు రూ.5 నుంచి 6వందలు విద్యుత్ బిల్లులు వస్తున్నాయన్నారు. ఎన్నికలకు ముందు మాత్రం చంద్రబాబు ఎస్సీలకు ఉచిత కరెంటు అని చెప్పి ప్రస్తుతం అందుకు విరుద్ధంగా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. నీరు చెట్టు పనులతో పచ్చ చొక్కాల వారికి జేబులు నిండుతున్నాయని, సామాన్య జనానికి ఉపాధి లేక కుటుంబ పోషణ భారమైందని చెప్పారు. ప్రస్తుతం వ్యవసాయ పనులలో యంత్రాలు ప్రముఖ ప్రాత పోషిస్తుండటంతో పనులు ఏమాత్రం లేక చాలా మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నా రన్నారు. డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ అని చెప్పి వారిని మోసం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల నుంచి తెలుసుకుంటున్న సమస్యలతో రాబోయో ఎన్నికల్లో ప్రత్యేక మేనిఫెస్టో సిద్ధం చేస్తామని చెప్పారు.

ప్రస్తుత ప్రభుత్వం ఎంపిడిఒ, తహశీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన్మభూమి గ్రామ సభలను టిడిపి ఆధ్వర్యంలో నడుస్తున్న జన్మభూమి కమిటీలు నిర్వహిస్తే బాగుంటుందని ఎంఎల్ఎ రఘురామిరెడ్డి సూచించారు. అర్హులకు పింఛన్, రేషన్‌కార్డు, గృహం మంజూరు చేసే అధికారం కూడా అధికారులకు లేదన్నారు. అనంతరం మెర్రాయపల్లె ఎస్సీ కాలనీలోని చర్చీలో ఎంఎల్ఎ బస చేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి ఎస్.ఆర్. బాలనరసింహరెడ్డి, ఉపమండలాధ్యక్షులు సానా నరసింహారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపిపి భర్త లక్షుమయ్య, సర్పంచ్ రామాంజనేయులరెడ్డి, వైసిపీ నాయకులు శంకర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, దాసరి మహేష్, దస్తగిరి, జయరామిరెడ్డి, జయసుబ్బారెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



ఎంఎల్ఏకు సమస్యలు వివరిస్తున్న సోమాపురం దళితులు



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి - మైదుకూరు

జన్మభూమి - మాఊరు 5వ విడత కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు ప్రభుత్వ వసతి గృహల సంక్షేమ సంతృప్తి పథకాలపై కళాశాల, పాఠశాల విద్యార్థులతో పట్ట ణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కేశలిం గాయపల్లెలో జన్మభూమి సభలో విద్యార్థుల చేత వారు పొందిన పతకాల గురించి మాట్లాడించారు. కార్యక్రమంలో 1వార్డు కౌన్సిలర్ కె. వెంకటలక్షుమ్మ, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, మైదుకూరు టిడిపి ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ రంగసింహ, వైస్ చైర్మన్ గుర్రప్ప, భూమిరెడ్డి గంగయ్య, వసతి గృహ సంక్షేమ అధికారులు పుట్టా నాగకుమార్, బాల ఓబులు, రామగుప్త, వినోద్, నిర్మల, నంది జూనియర్ కాలేజి కరస్పాండెంట్ రామ చంద్రయ్య పాల్గొన్నారు.

అధికారులతో సమన్వయంగా ఉండాలి

ప్రజాశక్తి- జమ్మలమడుగు

అధికారులతో ప్రజలు సమన్వయంగా ఉండాలని జమ్మలమడుగు నగర పంచాయతీ చైర్‌పర్సన్ తాతిరెడ్డి తులసి అన్నారు. మంగళవారం జన్మభూమి ఉదయం 1వార్డులో, మధ్యాహ్నం 2వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీధుల్లోని సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ముల్లాజానీ, గౌసియా బేగం, తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, కమిషనర్ లక్ష్మీరాజ్యం, అధికారులు పాల్గొన్నారు.

శిక్షణలో మెలకువలు నేర్చుకోవాలి

ప్రజాశక్తి - కడపఅర్బన్


సిండికేట్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణలో మెళకువలు నేర్చుకోవాలని సిండికేట్ బ్యాంక్ ఎల్‌డిఎం జె.ఆంజనేయచారి పిలుపు నిచ్చారు. మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంగా యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. అవసరమైన వారికి బ్యాంక్ ద్వారా రుణ సదుపాయం అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిండ్ ఆర్ సిటి డైరెక్టర్ లీలా ప్రతాప్, ఎస్‌బిఐ సిబ్బంది పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ స్థాపనపై మాట్లాడాలి

ఎంపి యానిమేటర్స్ సంఘం రాష్ట్ర కోశాధికారి ప్రభుదాస్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి- జమ్మలమడుగు టౌన్

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేడు జిల్లాకు వస్తున్న సందర్భంగా ఆయన ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, నిరుద్యోగ భృతిపై మాట్లాడాలని ఎంపి యానిమేటర్స్ సంఘం రాష్ట్ర కోశాధికారి ప్రభుదాస్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టంలో ఉక్కు పరిశ్రమ స్థాపిస్తామని చెప్పి ఇంతవరకూ జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మాట మార్చారన్నారు. పులివెందుల నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా ఆయన ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తారో లేదో స్పష్టమైన ప్రకటన చేసి తమ చిత్తశుద్ధిని జిల్లాపై నిరూపించుకోవాలన్నారు. రాష్ట్రంలో వెలుగు పథకంలో పని చేస్తున్న యానిమేటర్స్‌కు జీతాలు చెల్లించాలని ఈ ప్రభుత్వం సాధికారికమిత్రల పేరుతో మహిళా సంఘాలను మోసం చేసే ప్రక్రియను మొదలు ప్రారంభించిందని తెలిపారు. వెలుగు డిపార్ట్‌మెంట్‌లో ఉన్న కొన్ని పథకాలు రద్దు చేశారన్నారు. అభివృద్ధి పేరుతో మహిళా సంఘాలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. డ్వాక్రా రుణమాఫీ అని చెప్పి ఇంతవరకూ ఎక్కడా రుణమాఫీ జరిగిన పాపాన లేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల జన్మభూమి కార్యక్రమాల్లో అధికారులను నిలదీయాలని విజ్ఞప్తి చేశారు.



మాట్లాడుతున్న ప్రభుదాస్

ఉక్కు పరిశ్రమపై సిఎం ప్రకటన చేయాలి

ఉక్కు సాధన ఐక్యవేదిక నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - కడపఅర్బన్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు 50 సార్లు వచ్చారని ఏ ఒక్క పర్యటనలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై ప్రకటన చేయకపోవడం దారుణమని ఉక్కు సాధన ఐక్యవేదిక నాయకులు డాక్టర్ ఓబుల్‌రెడ్డి, లెక్కల జోగిరామిరెడ్డి, బైరెడ్డి రామకృష్ణారెడ్డి, రాఘవరెడ్డి, సి.ఆర్.వి.ప్రసాద్ అన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉక్కు పరిశ్రమ ప్రకటించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. విభజన చట్టంలో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని పొందు పరచారని తెలిపారు. పార్లమెంట్ సాక్షిగా ప్రకటన చేశారని చెప్పారు. నేడు అధికారంలో వచ్చాక ఆ ఊసే ఎత్తడంలేదన్నారు. నూతన అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాలవారిగా విభజన చట్టంలోని అంశాలను వివరిస్తూ కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని ప్రకటన చేశారని పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలిచి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ ఉక్కు పరిశ్రమ పై రూట్‌మ్యాప్ ఇవ్వలేదంటే రాయలసీమ పట్ల ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు, ఉక్కు కోసం ఉద్యమిస్తున్న నాయకులతో కలిసి తక్షణం నిర్ణయం ప్రకటించాలని కోరారు. జిల్లాలో ఉపాధి అవకాశాలు లేక ప్రజలు, నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు, ప్రాంతాలకు వలసపోతున్నారని పేర్కొన్నారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే వలసల నివారణ సాధ్యమవుతుందని చెప్పారు. జిల్లా ఎంత దయనీయ పరిస్థితుల్లో ముఖ్యమంత్రికి ప్రత్యక్షంగా తెలుసుకాబట్టి బుధవారం జిల్లా పర్యటనకు వస్తున్న సిఎం ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. తూతూ మంత్రంగా కాకుండా ఉత్పత్తి, సామర్థ్యం, స్థలం, సమయం లాంటి విషయాలను కూడా తెలియచెప్పాలని పేర్కొన్నారు. నాయకులు జగదీష్, నరసింహ, తులసిరామ్ మాట్లాడుతూ జిల్లాలో అపార ఖనిజ స్పందన ఉందని తెలిపారు. దీనికి కొల్లగొట్టి కోట్లు గడిస్తున్నారని చెప్పారు. ఉక్కుకు కావలసిన ముడిసరుకు లేదనడం హాస్యాస్పదమన్నారు. లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగులు పొట్టచేతబట్టుకొని విదేశాలకు వలస పోతున్నారన్నారు. తక్షణమే విభజన హామీ, ఎన్నికల హామీ అయిన ఉక్కువ పరిశ్రమ ఏర్పాటుపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో యువత, జిల్లా ప్రజానికం తగినరీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో అజారుద్దీన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు



ఎంఇఒను సన్మానిస్తున్న నాయకులు

ఎంఇఒకు సన్మానం

కడపఅర్బన్ :కడప ఎంఇఒ నారాయణ ఇటీవల జరిగిన మండల విద్యాశాఖాధికారి ఎన్నికల్లో జిల్లా ఎంఇఒ సంఘానికి అధ్యక్షు లుగా ఎన్నిక కావడం పట్ల ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఇలియాస్‌బాష హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఎంఆర్‌సి కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అందరితో కలిసిపోయే స్వభావం ఉన్న వ్యక్తి నారాయణ అని కొనియాడారు. అధ్యక్షు లుగా అంద రికీ సేవలందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌టియు నగర అధ్యక్షులు మహబూబ్‌బాష, ఆర్థిక కార్యదర్శి అబ్దుల్ వాజీద్, రాష్ట్ర నాయకులు పి.సనావుల్లా, పి.రమణారెడ్డి, జిల్లా నాయకులు హైదర్‌వలి, సాదిక్, అస్లాం, రెడ్డి నాయక్, నూరుల్లా పాల్గొన్నారు.

ఎసిబికి చిక్కిన విఆర్ఒ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్



జమ్మలమడుగు నియోజక వర్గంలోని పెద్దముడియం తహశీల్దార్ కార్యాలయంపై మంగళ వారం ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. సుద్దపల్లెకు చెందిన రైతు రంగస్వామి నుంచి నాలుగు వేల రూపాయలు లంచం తీసుకుంటున్న విఆర్ఒ చంద్రమోహన్‌ను ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టు కున్నారు. భూమిని ఆన్‌లైన్ చేసేందుకు విఆర్ఒ డబ్బులు డిమాండ్ చేయడంతో రైతు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విఆర్ఒపై దాడి చేశామని ఎసిబి డిఎస్పీ నాగరాజు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దాడుల్లో ఎసిబి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు నగరంలో జన్మభూమి

కడపఅర్బన్: జన్మభూమి-మా ఊరు 5వ విడత కార్యక్రమం బుధవారం నగరంలోని దేవునికడపలో ఎటిఎం సెంటర్, ముత్తరాసుపల్లెలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అమీన్‌పీర్ రోడ్డులోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల, నబీకోటలో నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ శివారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు పెద్దఎత్తున పాల్గొని సమస్యలు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు టివిలో వివిధ శాఖల ప్రగతి, సంక్షేమం, కుటుంబ, సామాజిక వికాసం అంశాలపై ప్రజలకు తెలియజే స్తారన్నారు. ఆయా డివిజన్‌లలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనాలని పేర్కొన్నారు.

ప్రతి అర్జీని ఆన్‌లైన్ చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి - చెన్నూరు

జన్మభూమి కార్యక్రమానికి ప్రజల నుండి వచ్చే ప్రతి అర్జీని ఏరోజుకారోజు ఆన్‌లైన్ చేయాలని కలెక్టర్ బాబురావునాయుడు అన్నారు. మండలంలోని కొండపేట గ్రామంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి కార్య క్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని తద్వారా అభివృద్ధి సాధించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సకాలంలో అందే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఏరోజుకారోజుకు సంబం ధించి రోజూ రాత్రి 7గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా సమస్యలను వివరించాలని ఆయన తెలిపారు. కొండపేట చెరువుకు నీరు వచ్చేందుకు ఒక కాలువను ఏర్పాటు చేయాలని ప్రజలు పుత్తానరసింహా రెడ్డి ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ త్వరలోనే రైతులకు ఉపయోగపడే పనిని త్వరలో పూర్తి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ మధు సూదన్‌రెడ్డి, టిడిపి కమలాపురం ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి, ఆర్‌డిఒ దేవేంద్రరెడ్డి, ప్రత్యేక అధికారి పెంచలయ్య, ఎంపిడిఒ మహబూబ్‌బీ, తహశీల్దార్ సత్యా నందం, మార్కెట్ యార్డు ఛైర్మన్ శివారెడ్డి, సర్పంచ్ వాసు, మండల ఉపాధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



జన్మభూమిలో మాట్లాడుతున్న కలెక్టర్ బాబురావునాయుడు

వైద్యుల దేశవ్యాప్త సమ్మెకు మద్దతు

ప్రజాశక్తి - కడపఅర్బన్

వైద్యుల దేశవ్యాప్త సమ్మెకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటేటివ్స్ యూనియన్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని శాఖ కార్యదర్శి రామాంజులరెడ్డి, జాతీయ కౌన్సిల్ మెంబర్ రామభూపాల్‌రెడ్డి తెలిపారు. మంగళ వారం రిమ్స్ ఆవరణంలో ఐఎంఎ, ఎపి జూడ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డాక్టర్ల సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంసిఐని ఎన్ఎంసిగా మార్చే ఆలోచనలో ఉందని పేర్కొ న్నారు. పవిత్రమైన వైద్యవృత్తిని కూడా రాజకీయంగా మార్చి ఆరోగ్యరంగాన్ని ప్రయివేట్‌పరం చేసే ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఆరోగ్య రంగం ప్రయివేటుపరం అయితే నష్టాలు ఎన్నో ఉన్నాయనీ, దీన్ని వ్యతిరేకిస్తూ వైద్యులు దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నారని చెప్పారు. వీరికి సంఘీభావం తెలియజేస్తున్నామన్నారు.